జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 331 | హైదరాబాద్, సెప్టెంబరు 22 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## మ్యాచ్ టికెట్ల గోల్‌మాల్‌పై
# మంత్రి సీరియస్




హైదరాబాద్ ,ప్రజాపాలన ప్రతినిధి: హైదరాబాద్ వేదికగా భారత్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య జరగనున్న క్రికెట్ మ్యాచ్ టికెట్లు బ్లాక్ చేశారన్న వార్తలపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. బ్లాక్‌లో టికెట్లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని టికెట్లు ఆన్‌లైన?లో అమ్మాల్సిందేనన్న ఆయన.. స్టేడియం కెపాసిటీ ఎంత..? టికెట్లు ఎలా అమ్మారన్న విషయంపై ఆరా తీస్తామన్నారు. తెలంగాణ ప్రతిష్ఠను దిగజార్చితే సీఎం కేసీఆర్ సహించరని.. ఆ విధంగా ఎవరు ప్రవర్తించినా ఊరుకోమని స్పష్టం చేశారు ప్రభుత్వం భూమి ఇస్తేనే హెచ్‌సీఏ వాళ్ళు స్టేడియం కట్టుకున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. తెలంగాణలో అక్రమాలు సాగవని.. ఈ అంశంపై విచారణ జరిపిస్తామని తెలిపారు. హెచ్?సీఏపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసినా.. మన పరువే పోతుందని తెలిపారు. హెచ్ సీఏ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. టికెట్ల అంశంపై క్రీడా సంస్థ, పోలీసుల నిఘా ఉందని చెప్పారు.

## విద్వేష ప్రసంగాలను ...
# సహించేదిలేదు
### టీవీల్లో విద్వేషపూరిత ప్రసంగాలపై సుప్రీం సీరియస్



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: టీవీ ఛానళ్లలో విద్వేషపూరిత ప్రసంగాలపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. భావ ప్రకటన స్వేచ్ఛ ఉన్నప్పటికీ, విద్వేష ప్రసంగాలను సహించేదిలేదని స్పష్టం చేసింది. అలాంటి వాటిని ఆపాల్సిన బాధ్యత టీవీ యాంకర్లదేనని తేల్చి చెప్పింది. విదేశాల్లో విద్వేష ప్రసంగాలు ప్రసారం చేస్తే జరిమానా విధించడంతో పాటు ప్రసారాలను నిలిపివేస్తున్న విషయాన్ని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది. అలాంటి ప్రసంగాలను అరికట్టేందుకు కఠిన నియంత్రణ అవసరమని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. విద్వేష ప్రసంగాలపై కేంద్రం మౌనంగా ఉండటాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఇదేమైనా చిన్న విషయమా అని ప్రశ్నించింది. ఈ అంశంలో కేంద్రం ప్రతివాదిలా వ్యవహరించకుండా కోర్టుకు సాయం చేయాలని సూచించింది. కేసు తదుపరి విచారణను నవంబర్ 23కు వాయిదా వేసింది. ఆ లోపు విద్వేష ప్రసంగాల నియంత్రణపై లా కమిషన్ ఇచ్చిన సూచనలపై తన వైఖరేంటో చెప్పాలని న్యాయస్థానం కేంద్రాన్ని ఆదేశించింది.

## పీసీసీ డెలిగేట్ గా మెగాస్టార్ చిరంజీవి..!




ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: మెగాస్టార్ చిరంజీవి ఏపీసీసీ డెలిగేట్ అని కాంగ్రెస్ పార్టీ కొత్త ఐడీ కార్డు జారీచేసింది. చిరంజీవి ని ఏపీసీసీ డెలిగేట్ గా గుర్తిస్తూ కొత్త ఐడీ కార్డు జారీ చేశారు. 2027 వరకు పీసీసీ డెలిగేట్ గా గుర్తిస్తూ చిరంజీవికి ఏఐసీసీ కొత్త ఐడీ కార్డు జారీ చేసింది. అయితే చిరంజీవి నాకు రాజకీయాలు దూరం కాలేదని మంగళవారం ఓ డైలాగ్ బయటకు రావడం.. ఆ మర్నాడే కాంగ్రెస్ పార్టీ ఐడీ కార్డు జారీ చేయడంపై.. ఇది గాడ్ ఫాదర్ ప్రచారమా..? రాజకీయాల్లోకి రీఎంట్రీనా..? అని పలువురు చర్చించుకుంటున్నారు.

## హైదరాబాద్‌లో టీఐఈ గ్లోబల్ సదస్సు..
### పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్ ,ప్రజాపాలన ప్రతినిధి :ఈ ఏడాది డిసెంబర్ 11వ తేదీ నుంచి 14వ తేదీ దాకా హైదరాబాద్‌లో టీఐఈ గ్లోబల్ సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో టీఐఈ గ్లోబల్ సదస్సు పోస్టర్‌ను మంత్రి కేటీఆర్ బుధవారం ఆవిష్కరించారు. వివిధ దేశాల నుంచి దాదాపు 3 వేల మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కానున్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్ వేదికగా ఈ సదస్సు జరగడం గర్వకారణమని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో పోస్టు చేశారు.

## పాదయాత్ర కాదు, మోకాళ్ల యాత్ర చేసినా..
# ప్రజలు నమ్మరు..

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గములో ఏర్పాటు కావాల్సిన ఐటీఐఆర్ ప్రాజెక్ట్ ను ఎందుకు రద్దు చేశారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి బీజేపీ నేత బండి సంజయ్ ను ప్రశ్నించారు. సరూర్ నగర్ డివిజన్ లో పెన్షన్ల పంపిణీ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ తీరుపై నిప్పులు చెరిగారు. గత 8 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తెలంగాణకు నయాపైసా పని చేయలేదని, నిధులు ఇవ్వడం లేదని అన్నారు. న్యాయం బద్ధంగా రావాల్సిన నిధులకు, ప్రాజెక్టులకు మొండి చేయి చూపుతూ స్వార్థం కోసం, అధికారం కోసం పాదయాత్ర చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం నుంచి ప్రాజెక్టులు, ఫండ్స్ తీసుకురాలేని బండి సంజయ్ కు పాదయాత్ర చేసే అర్హత లేదని,

### బండి సంజయ్‌పై సబిత ఆగ్రహం




అదంతా బూటకపు యాత్ర అన్నారు సబితారెడ్డి.పాదయాత్ర కాదు మోకాళ్ల యాత్ర చేసినా బండి సంజయ్‌ని ప్రజలు నమ్మరని మంత్రి సబిత విమర్శించారు. 8 సంవత్సరాలలో తెలంగాణకు బీజేపీ చేసిన మేలు ఏంటో చెప్పాలని అన్నారు. కేంద్రం ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో 90వేల ఉద్యోగాలు భర్తీ ప్రక్రియ చేపట్టారన్నారు. 8 ఏళ్ల కాలంలో తాము లక్ష 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలు భర్తీ చేయకపోగా, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ లక్షలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపుతున్న ఘనత కేంద్రానిది అని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎద్దేవా చేశారు.ఏ హక్కుతో, ఎం చేసారని సంజయ్ ఈ ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్నారని సబితారెడ్డి ప్రశ్నించారు. స్థాయికి మించి విమర్శలు చేయొద్దని, ముఖ్యమంత్రి కేసీఆర్ అనునిత్యం తెలంగాణ ప్రజల కోసం ఆలోచిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. మీరు పాలిస్తున్న రాష్ట్రాల్లో 2 వేల రూపాయల పెన్షన్ ఇస్తున్నారా? డయాలసిస్, బోధకాలు, ఒంటరి మహిళలకు బీజేపీ ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తున్నాయా? అని ప్రశ్నించారు. మీరు చేస్తున్నయాత్ర ప్రజల కోసం కాదు అని అందరికి తెలిసిపోయింది. అనవసరంగా ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తే ఉరుకోబోమన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఐటీఐఆర్ ను రద్దు చేసి, మరో ప్రతిష్టాత్మక ఫార్మాకు ఎలాంటి సహకారం అందించటం లేదని వ్యాఖ్యానించారు.

## స్వాతంత్ర్య సమరయోధుల రాయితీల్లో స్కామ్!



న్యూఢిల్లీ : రైల్వే ప్రయాణాల్లో స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చే రాయితీల్లో భారీ కుంభకోణం జరిగింది. స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చే ప్రత్యేక రాయితీల దుర్వినియోగం జరిగిందని స్వయంగా కంప్ట్రోలర్ అండ్ అడిటర్ జనరల్ (కాగ్) 2019 నివేదిక వెల్లడించింది. కాగ్ స్పష్టం చేసినప్పటికీ.. ఈ కుంభకోణంపై సమాచారమిచ్చేందుకు భారతీయ రైల్వే, హోం మంత్రిత్వ శాఖలు తిరస్కరించాయి. సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) కింద సమాచారాన్ని కోరినప్పటికీ .. పిటిషన్‌లోనే తప్పులున్నాయంటూ ముప్పతిప్పలు పెట్టాయి. సమాచార హక్కు (ఆర్‌టిఐ) కార్యకర్త దాఖలు చేసిన పిటిషన్‌కు కేంద్ర సమాచార కమిషన్ (సిఐసి) చీఫ్ కూడా సమాచారం ఇవ్వకుండా తప్పించుకునేందుకు యత్నించడం గమనార్హం.జులై 15, 2017 నుంచి మార్చి 31, 2018 మధ్య తమ రైలు ప్రయాణాలకు ప్రత్యేక స్వాతంత్ర్య సమర యోధుల రాయితీలను ఉపయోగించుకున్న వారు 21 శాతం మంది ఉన్నారని డిసెంబర్ 9, 2019న పార్లమెంటులో అప్పటి కాగ్ అధికారి రాజీవ్ మెహ్రిషీ ఓ నివేదికను సమర్పించారు. వీరంతా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పుట్టినవారేనని, 70ఏళ్ల కంటే తక్కువ వయసువారేనని ఆ నివేదిక పేర్కొంది. ఈ కాల వ్యవధిలో మొత్తంగా 87,584 మంది ప్రయాణికులు ఈ పథకం కింద ప్రత్యేక రాయితీ పొంది, ఈ పథకాన్ని దుర్వినియోగం చేశారని, ఆ రాయితీల మొత్తం రూ. 1,041.86 కోట్లని నివేదిక తెలిపింది. పైగా, 2015్ష2018 మధ్య 62,528 మంది ప్రయాణికులు వారి భాగస్వాములు, కుటుంబ సభ్యుల పేరుతో ప్రయాణించారని, రూ. 763.58 కోట్ల రాయితీని పొందారని ఆ నివేదిక పేర్కొంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జన్మించిన వేలాదిమంది స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చే రాయితీలను ఉపయోగించుకుని ప్రయాణాలు చేశారని పేర్కొంది. (మిగతా 2లో..)



### బ్రిటీష్ కాలం నాటి పేర్లను, యూనిఫామ్‌లను మార్చనున్న ఆర్మీ


న్యూఢిల్లీ: బ్రిటీస్ కాలం నాటి విధానాలకు ఆర్మీ గుడ్‌బై చెప్పనున్నది. యూనిఫామ్‌లను, యూనిట్ పేర్లను మార్చాలని ఆర్మీ భావిస్తోంది. రెజిమెంట్లు, స్వాతంత్ర్యం పూర్వం నాటి బిల్డింగ్‌ల పేర్లను కూడా మార్చనున్నారు. సిక్కు, గోరా?, జాట్, రాజ్‌పుట్ లాంటి సైనిక యూనిట్ల పేర్లను మార్చాలని ఆర్మీ యోచిస్తోంది. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించే బీటింగ్ రిట్రీట్ లాంటి ఈవెంట్లను కూడా మార్చనున్నారు. రోడ్లు, సంస్థలు, పార్క్‌లకు పెట్టిన బ్రిటీష్ కమాండర్ల పేర్లను కూడా ఎత్తివేయనున్నారు.

## బ్యాంకులకు రూ.22,842 కోట్లు ఎగనామం



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో మరో భారీ బ్యాంకు స్కాం బయటపడింది. ఏబీజీ షిప్ యార్డ్ లిమిటెడ్ కంపెనీ దాదాపు రూ. 22,842 కోట్ల బ్యాంకింగ్ ఫ్రాడ్ కు పాల్పడినట్లు సీబీఐ విచారణలో తేలింది. దీంతో ఆర్థిక అవకతవకలకు పాల్పడిన సంస్థ ఫౌండర్ ఛైర్మన్ రిషి కమలేష్ అగర్వాల్?ను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఆయనపై కుట్ర, చీటింగ్, నమ్మకద్రోహం, అధికార దుర్వినియోగం తదితర నేరాల కింద ఐపీసీతో పాటు అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఐసీఐసీఐ బ్యాంకు కన్సార్టియంలోని 28 బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్ల నుంచి ఏబీజీ షిఫ్ యార్డ్ రూ. 22,842 కోట్ల రుణం తీసుకుంది. అందులో ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రిషి కమలేష్ 2,468.51 కోట్లు అప్పుగా తీసుకున్నాడు. ఎర్నెస్ట్ అండ్ యంగ్ కంపెనీ నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్?లో ఏబీజీ బండారం బయటపడింది. 2012 నుంచి 2017 మధ్యకాలంలో నిందితుడు నిధులను మళ్లించినట్లు అందులో తేలింది. 2016లో ఏజీబీ షిప్ యార్డ్ బ్యాంక్ అకౌంట్ ను నాన్ పర్ఫార్మింగ్ అసెట్ (నిరర్థక ఆస్థి)గా పరిగణించగా.. 2019లో మోసం వెలుగులోకి వచ్చింది. బ్యాంకుల ఫిర్యాదుతో సీబీఐ రిషి అగర్వాల్ తో పాటు పలువురిపై ఈ ఏడాది ప్రారంభంలో కేసు నమోదుచేసింది. తాజాగా ఆయనను అరెస్ట్ చేసింది.

## అణుబాంబు వేసే సమయం వచ్చింది : పుతిన్



మాస్కో: ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు చుక్కలు కనిపిస్తున్నాయి. అడగడుగునా ఎదురుదెబ్బలు తగులుతుండటంతో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రిజర్వ్ సైనిక దళాల్ని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై ఫిబ్రవరిలో అటాక్ మొదలుపెట్టిన రష్యాను ఉక్రెయిన్ అడగడుగునా తిప్పికొడుతున్నది. దీంతో రష్యా రిజర్వ్ సైనికుల్ని కూడా రంగంలోకి దింపనున్నది. దీనికి సంబంధించిన ఆదేశాలను కూడా జారీ చేసినట్లు జాతిని ఉద్దేశించిన చేసిన ప్రసంగంలో పుతిన్ వెల్లడించారు. దీంతో సుమారు 3 లక్షల మంది రిజర్వ్ లేదా మాజీ సైనికులు దళంలో చేరే అవకాశాలు ఉన్నాయి.

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా !
జై భీమ్
భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.
అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా. బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్దిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది

# ధారూర్ గ్రామాభివృద్ధే ప్రథమ లక్ష్యం

## ఎమ్మెల్యే నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు
## ప్రజోపయోగ పనులను ప్రథమ ప్రాధాన్యంగా పరిష్కరించడం
## ధారూర్ గ్రామ సర్పంచ్ ఉప్పు చంద్రమౌళి




వికారాబాద్ బ్యూరో 21 సెప్టెంబర్ ప్రజాపాలన : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి పనులతో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో వెళ్తున్నాయి. గ్రామాభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పం మనసా వాచా ఉంటే తప్పక అభివృద్ధి చెందుతుంది. సర్పంచ్ గా గెలిచి ప్రజలతో అనుసంధానంగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో దిట్ట ఉప్పు చంద్రమౌళి. వ్యక్తి పరంగా మృదుస్వభావి సహృదయుడు అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చడంలో పట్టువదలని విక్రమార్కునిలా కృషి చేసే నేర్పరి. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసే క్రమంలో గ్రామాలకు అధిక నిధులు కేటాయించి,గ్రామాలను అభివృద్ధి దిశలో ముందుకు సాగిస్తుంది.ముఖ్యంగా గ్రామాలలో ప్రజలకు అవసరం అయిన త్రాగునీరు కోసం ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందిస్తుంది. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని దారుర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది.వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సహకారంతో అభివృద్ధి చేస్తున్నానని దారుర్ గ్రామ సర్పంచ్ ఉప్పు చంద్రమౌళి పేర్కొంటున్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం రైతు వేదికను నిర్మించాలని సూచించగా దానినిరూ. 22 లక్షలతో నిర్మించారు.ప్రతి పల్లెలో ప్రకృతి వనం వుండాలని గ్రామంలోరూ. 2 లక్షలతో ఎన్ఆర్ఈజిస్ కింద దానిని అభివృద్ధి చేశారు. స్మశాన వాటిక నిర్మాణం కోసం స్మశానవాటిక ప్రభుత్వము నిధులు మంజూరు చేసింది. దానిని వెంటనే పూర్తి చేసి అందుబాటులో తెచ్చారు.గ్రామ పంచాయతీకి ప్రతి నెల కేంద్ర రాష్ట్ర ఆర్థిక నిధులు రూ. 4.50 లక్షలు గ్రామ పంచాయతీ ఖాతాలో జమ అవుతున్నాయి.దానితో గ్రామంలోని 3వ వార్డులో రూ. 7 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం,6వ వార్డులో రూ. 4 లక్షలతో,9వ వార్డులో రూ. 3 లక్షలు,10వ వార్డులో రూ. 4లక్షల,1వ వార్డులో సుమారు రూ. 5 లక్షలతో సీసీ రోడ్లు వేశారు.గ్రామంలో అపరిశుభ్రంగా ఉండొద్దు అనే లక్ష్యంతో అండర్ డ్రైనేజ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చి రూ. 6 లక్షలుతో అండర్ డ్రైనేజీ వేసి మురుగు కాలువ సమస్యకు పరిష్కారం చూపారు.ప్రజలకు నీటి సమస్య రావొద్దు అనే ఉద్దేశ్యంతో 3 బోర్లు వేసి ప్రజలకు నీటి సమస్య తీర్చారు. వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ సహకారంతో రూ. 4.50 లక్షల నిధులతో బస్ స్టాండ్ వద్ద అండర్ డ్రైనేజ్ కాలువలు వేశారు. ఎమ్మెల్యే ఆనంద్ నిధులతో గ్రామంలో రూ. 4.50 లక్షలతో అంతర్గత డ్రైనేజీ వేశారు.ఎమ్మెల్యే ఆనంద్ నిధులు దాదాపు రూ. 9 లక్షలు దారుర్ గ్రామ పంచాయతీకి అందించడం జరిగింది.ప్రజలు రాత్రిపూట ఇబ్బందులు పడకుండా 100 ఎల్ ఈ డి లైట్ లు వేసి గ్రామాన్ని కాంతులతో నింపారు.దారుర్ లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాత సిసి కెమెరాలు అందుబాటులో ఉన్నాయి. నూతనంగా త్వరలో 16 సిసి కెమెరాలు అందుబాటులోకి తెస్తామని సర్పంచ్ చంద్రమౌళి తెలిపారు.గ్రామ పంచాయతీకి మరిన్ని నిధులు తీసుకువచ్చి అంబెడ్కర్ చౌరస్తా నుంచి జెండా చౌరస్తా వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉండగా ,దాని నిర్మాణంకు దాదాపు రూ. 40 లక్షల నిధులు అవసరం అవుతాయని ఎమ్మెల్యే ,మంత్రిని కోరడం జరిగిందని సర్పంచ్ అన్నారు.గ్రామంలో హరితహారం కింద 4 వేయ్యిల మొక్కలు నాటడం జరిగిందని. 100 శాతం బ్రతికేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. 2000 మొక్కలు జిల్లా కలెక్టర్ నిఖిల అందజేశారు.రైతుల కోసం అల్లనేరేడు, మొక్కలు పంపిణీ చేస్తామని సర్పంచ్ అన్నారు.దానితో పాటు టేకు మొక్కలు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి రైతులకు చేర్చనున్నారు.ఎస్సి కాలనిలో డ్రైనేజీ పనులు చేపట్టాలని,అనుబంధ గ్రామం అయిన లక్ష్మీ నగర్ తండాలో సీసీ,మురుగు కాలువలు అంచనా రూ. 20 లక్షలతో త్వరలో నిర్మిస్తామని అన్నారు.సంతకు వచ్చే ప్రజలకు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి నూతనంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు సర్దుబాటు చేసి దారుర్ గ్రామ పంచాయతిని అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తామని సర్పంచ్ ఉప్పు చంద్రమౌళి అన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల రాయితీల్లో స్కామ్!

(మొదటి పేజీ తరువాయి)

వీరిలో 1,302 మంది పురుషులు, 1,898 మంది మహిళా ప్రయాణికులు ఉన్నారని తెలిపింది. వీరిలో సీనియర్ సిటిజన్ కేటగిరీ కన్నా తక్కువ వయసు ఉన్న వారు 1,096 మంది పురుషులు కాగా, 580 మంది మహిళా ప్రయాణికులు ఉన్నారు. పదేళ్ల బాలుడికి కూడా ఫ్రీడమ్ కోడ్‌తో రాయితీని అందించడం ఇక్కడ గమనార్హం. స్వాతంత్ర్య సమరయోధుడు పాస్ నంబర్‌ను జీరోగా చూపించి 15 సందర్భాల్లో స్వాతంత్ర్య సమరయోధుల రాయితీ టిక్కెట్లను జారీ చేసినట్లు వెల్లడైందని కాగ్ నివేదిక తెలిపింది. ప్రయాణికుల రిజర్వేషన్ సిస్టమ్‌లో స్వాతంత్ర్య సమరయోధుల వయసును ధ్రువీకరించేందుకు తగిన ఇన్‌పుట్ నియంత్రణ లేదని, స్వాతంత్ర్య సమరయోధుల పాస్ నెంబర్‌ను ఇస్తే ఎవరికైనా టికెట్‌ను జారీ చేసి రాయితీని అందించేలా వ్యవస్థ వుందని నివేదిక పేర్కొంది. ఈ విషయమై వివరణ కోరుతూ.. ఆర్‌టిఐ కార్యకర్త నవీన్ కుమార్ 2020, అక్టోబర్ 15న కాగ్‌కి ఒక పిటిషన్ పెట్టారు. రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులకు కాగ్ నివేదికను ఎప్పుడు పంపారు. దానిపై వారు తీసుకున్న చర్యలతో సహా మొత్తంగా ఐదు అంశాలపై సమాచారం అందించాల్సిందిగా ఆయన ఆ పిటిషన్‌లో కోరారు. అక్టోబర్ 28న కాగ్ ఈ దరఖాస్తును హెూంమంత్రిత్వ శాఖలోని స్వాతంత్ర్య సమరయోధులు, పునరావాసం (ఎఫ్ఎఫ్ఆర్) విభాగానికి బదిలీ చేసింది. అదే ఏడాది నవంబర్ 26న హెూం శాఖ ఆ దరఖాస్తుని రైల్వే బోర్డ్‌కి బదిలీ చేసింది. కొంతమంది ఎఫ్ఎఫ్ఆర్ డిపార్ట్‌మెంట్ అధికారులు కాగ్ నివేదికను తప్పుపట్టారని, అది అబద్ధమని చెప్పారని నవీన్ కుమార్ తెలిపారు. దాంతో దరఖాస్తుదారుడు కోరిన అంశంపై స్పష్టత లేదంటూ హెూం శాఖ అధికారులు తిరస్కరించారని అన్నారు. హెూం మంత్రిత్వ శాఖ నుంచి స్పష్టమైన సమాచారం రాకపోవడంతో కుమార్ 2021 ఏప్రిల్ 20న సిఐసికి రెండోసారి దరఖాస్తు చేశారు. 2022 సెప్టెంబర్ 6న రైల్వే మంత్రిత్వ శాఖలోని ప్రజా సంబంధాల అధికారి నుంచి కమిషన్‌కు రాతపూర్వక సమాధానం వచ్చింది. ఈ అంశాలు తమ పరిధికి సంబంధించినవి కావని పేర్కొంది. స్వాతంత్ర్య సమరయోధుల రైల్వే పాస్‌ల గురించి సమాచారాన్ని ఆర్‌టిఐ కార్యకర్త తన దరఖాస్తులో కోరలేదని పేర్కొంది. దీంతో ఈ ఏడాది సెప్టెంబర్ 12న నవీన్ కుమార్ ఆర్‌టిఐ హక్కుని దుర్వినియోగం చేస్తున్నారని, ఇదే అంశంపై పదేపదే సిఐసికి పిటిషన్లు పెడుతూ ఆందోళన చేస్తున్నారని పేర్కొంది. ఇక నవీన్ కుమార్ నుంచి ఈ అంశంపై మరే దరఖాస్తు స్వీకరించకూడదని కూడా సిఐసి నిర్ణయించింది. అనంతరం సిఐసి చీఫ్ వై.కె. సిన్హా, కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నవీన్ కుమార్ అప్పీల్‌ను కొట్టివేశాయి. మరోసారి దరఖాస్తులు స్వీకరించకూడదని స్పష్టం చేశాయి.

## నేరాల నియంత్రణలో నిఘా నేత్రాల పాత్ర కీలకం



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి :సమాజంలో నేరాలను అదుపు చేయడం లో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని ఇబ్రహీంపట్నం ఏసీపీ ఉమామహేశ్వరరావు అన్నారు.బుధవారం మండల పరిధిలోని పోల్కంపల్లిలో సిఐ సైదులు. స్థానిక సర్పంచ్ చెరుకూరి అండాలుగిరితో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో పోలిస్తే నేటి సమాజంలో నేరాలు అతి తక్కువ సంఖ్యలో నమోదు అవుతున్నట్లు తెలిపారు. ఒక్కో కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పని చేయనున్నట్లు చెప్పారు. గ్రామం మొత్తం నిఘా నీడన ఉంటూ ఎప్పటికప్పుడు గ్రామంలో జరిగే విషయాలను గమనిస్తూ తమ నియంత్రణ లో ఉంటున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు చెడు మార్గం వైపు అడుగులు వేయకుండా సన్మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు.అంతే కాకుండా చిన్నపాటి తగాదాలతో పోలీస్ స్టేషన్ల ,కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోకుండా తమ లక్ష్యాన్ని చేరుకునేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుకూరి మంగ రవిందర్, ఉపసర్పంచ్ కొమ్మిడి జంగారెడ్డి, వార్డు సభ్యులు బలమని,మన్నెమ్మ,మల్లమ్మ,యాదగిరిరెడ్డి పంచాయతీ కార్యదర్శి రాధ కానిస్టేబుల్ కోటేశ్వరరావు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మధిర సెప్టెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి వెంకటేష్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో పర్యటించారు. అనంతరం ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు, శారీరక శుభ్రత, జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత మరియు వారు తీసుకునే పోషకాహారముపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షణ అధికారి భాస్కరరావు, నిదానపురం సర్పంచ్ బాధ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ జోన్ రైతులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి. :రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని బండరావిరాల,చిన్న రావిరాల గ్రామాలలో 268 సర్వేనెంబర్ గల భూమిని 1972 నుండి1999 వరకు నాలుగు విడతలుగా 209 మంది రైతులకి పట్టాల ప్రభుత్వం జారీ చేసింది ఇందులో దళితులు బీసీలు వెనుకబడ్డ తరగతుల వారికి అసైన్మెంట్ పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది అట్టి భూమిని 50 సంవత్సరాలు నుండి సాగు చేసుకుని జీవిస్తున్న 209 కుటుంబాలలో నోట్లో మట్టి కొట్టి అప్పటి ప్రభుత్వం 2004 సంవత్సరం మైనింగ్ జోన్ కింద ఆ భూములను తీసుకొని ప్రతి కుటుంబానికి నష్టపరిహారం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వలేదు రైతులు మాత్రం రోడ్డున పడ్డారు నష్టపరిహారం వచ్చేంతవరకు నిరాహార దీక్ష కొనసాగిస్తామని గ్రామ రైతులు వాపోతున్నారు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న నారా చంద్రబాబు నాయుడు రైతులు ఆధ్వర్యంలో మెమొరండాలు అందించారు నటి నుండి నేటి వరకు మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారులకు మెమోరెండాలు ఇస్తూ వస్తున్నారు రాజకీయ నాయకులు ససైమేర అంటే హైకోర్టును రైతులు ఆశ్రయించగా మార్కెట్ వాల్యూ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వనికి సూచించింది ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయింది స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి రైతులకు ఎన్నికల అప్పుడు అప్పుడు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట చెప్పుతూ కాలం వెల్లబుస్తున్నాడు 209 మంది రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పారు కానీ రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందలేదు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది రైతులు తెలిపారు కంకర మిషన్లు ఏర్పాటు చేసిన నుండి అనేకమంది రైతులు ప్రజలు పొల్యూషన్ రావడంతో రోడ్డు ప్రమాదంలో వంద మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు అయినప్పటికీ ఎమ్మెల్యే స్థానిక ఎమ్మెల్యే ఇంతవరకు ఇలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు 37వ రోజు నిరవధిక సమ్మెలో పాల్గొనే ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాహుల్ గాంధీ పాదయాత్రకి కోమటిరెడ్డికి ఆహ్వానం రావడంతో తప్పని పరిస్థితుల్లో వెళ్ళవలసి వచ్చిందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ లో మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ ఫోన్ ద్వారా సంప్రదించగా రైతులకు యాభై మందికే పట్టాలు ఉండటంతో ఇది కరెక్ట్ కాదని 209 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని వారు తెలియజేసారు వారం రోజులోగా రైతుల సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని అధికారులకు తెలియజేసారు లేని పక్షంలో భూ బాధితుల అందరితో కలిసి ఉద్యమని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బండరావిరాల గ్రామ సర్పంచ్ కవడపు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి భూ నిర్వాసితుల అధ్యక్షులు బంగారి మైసయ్య,ఉపాధ్యక్షులు బంగారి నర్సింగ్ రావు వ్యవస్థాపకులు ఐలయ్య రైతులు మల్లేష్ నేత కృష్ణ బసమ్మ మనెమ్మ ఎల్లమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీల ఎంపిక ప్రక్రియ పకడ్బంధీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 21, ప్రజాపాలన: జాతీయ గ్రామపంచాయతీ అవార్డులు – 2023 కార్యక్రమానికి జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీల ఎంపిక ప్రక్రియ పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ తో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మండలానికి 3 ఉత్తమ గ్రామపంచాయతీలను ఎంపిక చేసి మొత్త 20 గ్రామపంచాయతీలను సిఫారసు చేసేందుకు ఆయా గ్రామపంచాయతీలలోని ప్రజల జీవన విధానం, ఆరోగ్యం, పిల్లలు, మహిళల రక్షణ, వనరులు సమృద్ధి, పారిశుద్ధ్యం, పచ్చదనం, స్వయం సమృద్ధి మౌళిక సదుపాయాలు, సాంఘిక భద్రత, పంచాయతీ కార్యక్రమాల నిర్వహణ తదితర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాల ప్రకారముగా గ్రామపంచాయతీలకు మార్కులు కేటాయించడం జరుగుతుందని, ఎటువంటి పొరపాట్లకు తావు. లేకుండా మార్కుల కేటాయింపు జరుగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి




మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 21, ప్రజాపాలన: కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ని మంచిర్యాల జిల్లా బిసి జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సదర్భంగా జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ చివరి నిమిషం వరకూ తెలంగాణ కోసం కృషి చేశారు ఆయన అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి జాగృతి మంచిర్యాల పట్టణ అధ్యక్షులు మడుపు రామ్ ప్రకాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నేడు చలో కలెక్టరేట్

### టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు సాయిరాం




ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 21 (ప్రజాపాలన, ప్రతినిధి) : నేడు 22న టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ హాజరవుతున్నారని, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల్కర్ సాయిరాం బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అలాగే ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, అద్దె భవనాలలో నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరుతూ నేడు 22 వ తేదీ గురువారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనివి జయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బ్రిటీష్ కాలం నాటి పేర్లను, యూనిఫామ్‌లను మార్చనున్న ఆర్మీ

(మొదటి పేజీ తరువాయి)

ఇక నుంచి ఆర్మీ డే పరేడ్‌ను దేశ రాజధానిలో నిర్వహించరు. ఆర్మీ డే పరేడ్‌ను ప్రతి ఏడాది జనవరి 15వ తేదీన నిర్వహిస్తారు. ఇక నుంచి ఆ పరేడ్ ఢిల్లీ కాకుండా ఇతర నగరాల్లో చేపట్టనున్నారు. వచ్చే ఏడాది సదరన్ కమాండ్ ఏరియాలో ఆ పరేడ్‌ను నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే మాట్లాడుతూ.. తూర్పు లడాఖ్‌లోని ఎల్ఏసీ వద్ద రెండు చోట్ల ఘర్షణాత్మక వాతావరణం నెలకొన్నట్లు వెల్లడించారు. ఆ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## కిషోర్ కుమార్ పీసీసీ సభ్యులుగా ఎంపిక పట్ల మండల కాంగ్రెస్ పార్టీ హర్షం



బోనకల్, సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని కలకోట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మెంబర్ గా ఎంపికవడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషోర్ కుమార్ ఎన్నిక పట్ల రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, మధిర శాసనసభ్యులు సిఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క కి, డిసిసి అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. కిషోర్ కుమార్ గ్రామ సర్పంచ్ నుంచి ఎంపీటీసీ సొసైటీ చైర్మన్, కార్యదర్శిగా పలు పదవులను అధిరోహించి ప్రస్తుతం టీపీసీసీ మెంబర్గా ఎన్నికవ్వడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, డిసిసి కార్యదర్శి బందం నాగేశ్వరావు, వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్,కలకోట సహకార సంఘం అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, చిరునోముల సర్పంచ్ ముల్కారాపు రవి, ఉప సర్పంచ్ ఆముదాల పుల్లారావు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మార్పుల ప్రేమ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు కందుల పాపారావు,మండల అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ, కుటుంబరావు, శాస్త్రి, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్రు నాయక్, జట్టెం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన టిపిసిసి ప్రతినిధులుగా మల్ రెడ్డి రంగారెడ్డి, చిలుక మధుసూదన్ రెడ్డి నియామకం



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన టిపిసిసి ప్రతినిధులుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ మల్రెడ్డి రంగారెడ్డి ని మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి ని టీపీసీసీ ప్రతినిధులుగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి నియమించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు బుధవారం నగరంలోని నాంపల్లి రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన నూతన ప్రతినిధుల సమావేశానికి హాజరు కావడం జరిగింది..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను టిపిసిసి నూతన ప్రతినిధిగా నియమించినందుకు ముఖ్యంగా %భూజజ% అధ్యక్షులు నా అభిమాన నాయకుడు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి.మరియు ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.. రాబోయే రోజుల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించడంలో సైనికుడు లాగా పని చేస్తానని కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు.. ప్రజా సమస్యలపై నిరంతరం పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేస్తామని,ప్రజలను దోచుకుంటున్న అవినీతి ప్రభుత్వాలు బిజెపి టిఆర్ఎస్ పార్టీలను గద్దె దించేవరకు పోరాటం చేస్తానని చెప్పారు..అతి చిన్న వయసులో నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చిలకా నాగరాజును పరామర్శించిన కృష్ణ మాదిగ



బోనకల్, సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా నాగరాజు ఇటువల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బుధవారం తన స్వగృహం నందు వచ్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కోట హనుమంతరావు మాదిగ, సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ , ఉపాధ్యక్షులు తోటపల్లి సైదులు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షుడు బొల్లెపోగు రామారావు మాదిగ, మండల అధికార ప్రతినిధి మరికంటి గంగాధర్ రావు, నరసింహారావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బచ్చల కూర వెంకటేశ్వర్లు మాదిగ, ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ, అంజి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సునీల్ మాదిగ, కూరపాటి ప్రభాకర్ మాదిగ, కనకపుడి శ్రీనివాసరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో స్వగ్రామం చేరిన తాల్లపల్లి శంకరయ్య



జన్నారం, సెప్టెంబర్ 21, ప్రజాపాలన: మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తాల్లపల్లి శంకరయ్య 51సం.లు బ్రతుకు దేరువు కోసం ఇరాక్ దేశాలకు పోయి ఎనిమిది సం.లు నరకయాతన అనుభవించి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో స్థానిక ఎమ్మెల్యే రేఖానాయక్ చొరవతో గల్ఫ్ జెఏసి ఉపాధ్యక్షుడు గంగుల మురళీధర్ రెడ్డి, ఇరాక్ లోని ఎర్బిల్ ఇండియన్ ఎంబసీ సహకారంతో స్వగ్రామం చేరుకున్నానని అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇప్పాలపల్లి గ్రామానికి చెందిన తాల్లపల్లి శంకరయ్య 51 సం.రాలు, మాట్లాడుతూ బ్రతుకు దేరువు కోసం ఎనిమిది య్యేడ్ల క్రితం లక్ష యాభై వేలు ఖర్చు పెట్టి మొర్రి గూడెంకు చెందిన ఏజెంట్ కమెర రాజేశ్వరి ద్వారా ఇరాక్ లో మేస్త్రి పని కొరకు వెళ్ళాడు. కానీ ఏజెంట్ మోసం, అతనికి వీసా ఇచ్చిన ఇరాక్, వారు చేసిన మోసానికి రెసిడెన్సీ పడక , ఉద్యోగం లేక తీవ్ర కష్టాలు పడ్డానని అయన తెలిపారు. మరోసారి ఉద్యోగ ప్రయత్నం లో ఉన్న తాను అక్కడ ఉండడానికి, గడవడానికి, కొత్త రెసిడెన్సీకి తనకు జరిగిన మ్షెసాన్ని స్వగ్రామంలో వున్న భార్య లక్ష్మి తెలిపి, భార్య ద్వారా రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు తెప్పించుకుని ఇరాక్ లో ఏజెంటుకు కట్టానని అయన వివరంచారు. ఈ ప్రయత్నంలో కూడా ఏజెంటు మోసానికి నాలుగు య్యేడ్లు కాలయాపన చేసాడని, తను పని చెయ్యలేదని అయన అవేదన వ్యక్త పరచారు. దీంతో తన కుటుంబం మీద వడ్డీతో కలిపి పది లక్షల వరకు అప్పు అయ్యిందని తెలిపారు. కష్టాల్లో వున్న తమ కుటుంబాన్ని ఆదుకోవాలని గల్ఫ్ కార్మికులు, సన్నిహితులు ద్వారా తన భార్య లక్ష్మీ ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ను సహాయం కోరడం జరిగిందని అయన అన్నారు. ఎమ్మెల్యే ఉన్నత అధికారులతో సంప్రదించి శంకరయ్య స్వగ్రామానికి రావడానికి ఎర్పాటు చేశారని, తను మంచిర్యాల జిల్లా జన్నారం మండలం స్వాగ్రామమైన ఇప్పలపల్లికి మంగళవారం సాయంత్రం చేరుకుని తల్లిదండ్రులను, భార్య పిల్లలను, సన్నిహితులను, కలుసుకోవడం జరిగిందని అయన అన్నారు.

## మావోయిస్ట్ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా పోలీసుల ప్రత్యేక తనిఖీలు



బెల్లంపల్లి సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: ఈ నెల 21 నుండి 28 వరకు జరిగే మావోయిస్ట ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా మంచిర్యాల ఇంచార్జ్ డీసీపీ అఖిల్ మహాజన్, జైపూర్ ఏసీపీ నరేందర్ ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని, సీఐ విద్య సాగర్, ఎస్ఐ వెంకట్,లు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మల్లంపేట్, నక్కల పల్లి వరకు వున్న అడవి మార్గంలో కల్వర్టులను, తనిఖీలు చేస్తున్నామని, అడవి ప్రాంతం లో స్పెషల్ పార్టీ, సిబ్బంది, స్థానిక పోలీస్ లతో అటవీ ప్రాంతంలోని నీటి సదుపాయాలు ఉన్న ప్రదేశాలను చెక్ చేసి, అడవిలో కనిపించిన వారిని తనిఖీ చేస్తూ వారి వివరాలు తెలుసుకొని పంపిస్తున్నామని, వాహనదారులను సైతం ఆపి వారి వాహనాలు తనిఖీ నిర్వహించి వివరాలు తెలుసు కోని పంపిస్తున్నామని తెలిపారు. ప్రజలు, యువతీ, యువకులు మావోయిస్టు,తీవ్రవాద కార్యకలాపాలకు సహకరించి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మావోయిస్టుల వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆకస్మిక వాహన తనిఖీలు, ఏరియా డామినేషన్స్, ఫెర్రీ పాయింట్స్ చెకింగ్స్, కల్వర్ట్ చెకింగ్, ఆర్ఓపిలు, నిర్వహిస్తున్నామని, మావోయిస్టు దళ సభ్యులు, అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని లేదా డయల్ 100 కీ కాల్ చేసి తెలియజేయాలని కోరారు. తెలిపిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని, వారికి తగిన బహుమతి కూడా ఇవ్వబడుతుందని తెలిపారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నెలవారి సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పి సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 21 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లా ఎస్పీ కె సురేష్ కుమార్,ఆసిఫాబాద్, కాగజ్నగర్, డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణ కొరకు డీఎస్పీలు, సీఐ లతో, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ సి. సి. టి. ఎన్.ఎస్, (క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్కింగ్ సిష్టం) యందు పోలీస్ స్టేషన్ లోని ఎఫ్. ఐ. ఆర్, కేసుల పరిశోధన వివరాలు ఎప్పటికప్పుడు పొందుపర్చాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తిచేయాలని, గ్రామాలలో సదస్సులు నిర్వహించాలని, అలవాటుపడిన నేరస్తుల పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. చిన్న నేరాలు కూడా జరగకుండా సంబంధిత అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘా వ్యవస్థ పటిష్టం పర్చాలన్నారు. పెండింగ్లో ఉన్న ఎన్,బి, డబ్ల్యూ,లపై ప్రత్యేక టీమ్స్ ఏర్పాటుచేసి ఎగ్జిక్యూట్ గురించి సూచించారు. కోర్టులలో ఉన్న కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మహిళల భద్రత కోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వారికి భద్రత విషయంలో ఎల్లప్పుడూ సహకారం అందించారని తెలిపారు. ఫిర్యాదులపై త్వరగా చర్యలు తీసుకొని బాధితులకు భరోసా కల్పించాలని, పోలీసు ప్రతిభ పెరిగేలా సిబ్బంది పని చేయాలని సూచించారు. అనంతరం చివరి సంవత్సరం కరోనా సోకిన 25 మంది హెూంగార్డ్స్ కి రూ 5000 నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర్ రావ్, భీమ్రావు, డిఎస్పి లు శ్రీనివాస్, కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అమృత్ సరోవర్ పథకం కు చెరువుమాధారం ఎంపిక

### స్థలం ను పరిశీలించిన తహాశీల్దార్, ఎంపీడీఓ..



పాలేరు సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి :నేలకొండపల్లిఆజాదీకా అమృత్ మహెూత్సవంలో భాగంగా (అమృత్ సరోవర్నీటికుంటలు, చెరువులు) చెరువుమాధారం గ్రామం ఎంపికైంది. మండలం లోని చెరువుమాధారంలో ఎంపిక చేసిన స్థలం ను బుధవారం ఎంపీడీఓ కె.జమలారెడ్డి, తహాశీల్దార్ దారా ప్రసాద్ లు పరిశీలించారు. పాలకవర్గంతో చర్చించారు. దాదాపు ఎకరం స్థలంలో మట్టి ని తవ్వి వర్షపు నీరు నిలిచేలా పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ట్యాంక్ నిర్మాణం కోసం జరిగే తవ్వకాల ద్వారా వచ్చే గ్రావెల్ అవసరం మేరకు జాతీయ రహదారి నిర్మాణ కు కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమృత్ సరోవర్ ట్యాంక్ పనులను శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గతంలో మండలం లోని భైరవునిపల్లి, నాచేపల్లి. రాజేశ్వరపురం చెరువుల ను అమృత్ సరోవర్ ట్యాంక్లుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వీటి వలన భూగర్భజలాలు పెరుగుతాయనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈవూరి సుజాత. సొసైటీ మాజీచైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి, ఈజీఓస్ ఈసీ శేషరిగిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేసిన సర్పంచ్



జన్నారం, సెప్టెంబర్ 21, ప్రజాపాలన: మండలంలోని లింగయ్య పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా మంజూరైన అసరా పెన్షన్ కార్డులను సర్పంచ్ బోర్లకుంటా లావణ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. బుధవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లింగయ్య పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో దివ్యాంగులు, వయ్షెవృద్దులు, ఒంటరి, బీడి చేనేత, గీతా, కార్మికులకు, నూతన పెన్షన్ దారులు హజరై అసరా పెన్షన్ కార్డులను తీసుకున్నారు. ఈ కార్యాక్రమంలో కారోబార్ రాజు, పంచాయతీ సెక్రటరీ ప్రసాద్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, కార్యకర్తలు, వయ్షెవృద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులకు అవార్డులు..




పాలేరు సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధినేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన నలుగురు విద్యార్థులు ప్రతిభ చూపారు. అవార్డులు పొందారు. పెట్రోలియం కన్జర్వేషన్ రీసెర్చ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాక్ష్యం నేషనల్ పోటీలలో పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ప్రతిభ చూపారు. రాష్ట్ర స్థాయి లో విన్నర్ గా నిలిచారు. వ్యాసరచన పోటీలో స్నేహ ప్రతిభ చూపారు. రూ.4 వేలు బహుమతి ని అందుకున్నారు. అందెశ్రీ పెయింటింగ్ విభాగం. డి.ఉదయ్, దీక్షిత లు క్విజ్ లో ప్రతిభ చూపారు. వీరికి ఒక్కక్కరికి రూ.4 వేల చొప్పున బహుమతి ని అందించారు. ఒకే పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ప్రతిభ చూపటంతో విద్యార్థులను పలువురు అభినందించారు. సర్పంచ్ దండా పుల్లయ్య, ఉపాధ్యాయులు యం.ఆదిత్య కుమార్ తదితరులు విద్యార్థులను ప్రశంసించారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అక్బరు మైనదిన్



హైదరాబాద్. ప్రజాపాలన ప్రతినిధి. 21. బతుకమ్మ పండుగ సంబరం కోసం బతుకమ్మ చీరలను పంచిన కారువా నియోజకవర్గం లో టోలిచౌకి. లంగ హౌస్ .గొల్లబస్తీ ప్రగతి నగర్. రాందేవ్ గూడా నాలానగర్ . లంగా హౌస్ కాళిదాసు నగర్ గోల్కొండ సర్ జింగ్ కాలనీ కాకతీయ నగర్ కాలనీ అకింపేట్ పలు ప్రాంతాలలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం పండుగ సంబరాలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు ఆడపడుచులకు మంచి డిజైన్తో చేసిన చీరలు ఉన్నాయని ఆలీ బార్ ఈ కార్యక్రమంలో మాట్లాడారు ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాజిష్ ఉ మాదిన్ పి శివ. మాతా రేణుక. సునంద. బి మహేష్. శారద. పల్లవి. తదిపరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 22, సెప్టెంబరు 2022

# పాకిస్థాన్‌ను ముంచిన మతమౌఢ్యం

మతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలిస్తే ఒక దేశం ఏ విధంగా వెనుకబడిపోతుందనేది పాకిస్థాన్‌ను పరిశీలిస్తే అవగతమవుతుంది. మత ప్రాతిపదికన ఏర్పడిన దేశమది. తొలి నుంచీ అనుసరించిన మత ప్రేరిత విధానాల వల్ల పాకిస్థాన్ అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. ఇటీవల ఖతర్ పర్యటన నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళిన పాకిస్థాన్ ప్రధాని షహేబాజ్ షరీఫ్ 'తాము 75 ఏళ్ళుగా బిక్షాటన చేస్తున్నట్లు' వాపోయారు! 1947లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించినప్పుడు పాకిస్థాన్‌కు వ్యవసాయమే ప్రధాన ఆదాయవనరు. పాకిస్థాన్ భౌగోళికంగా భారత్ కంటే చిన్న దేశమే అయినప్పటికీ సమృద్ధ జలవనరులు, సారవంతమైన సాగు భూములకు నెలవైన పంజాబ్ కారణాన పాక్ ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉండేవి. అవిభక్త భారత్ విభజన నాటికి ఉన్న 921 ప్రధాన పరిశ్రమలలో కేవలం 34 మాత్రమే పాక్‌కు దక్కాయి. అవి కూడా ప్రధానంగా బెంగాల్‌లోని జనపనార పరిశ్రమలు మాత్రమే. 1950లో పాకిస్థాన్ తలసరి ఆదాయం 1268 డాలర్లు. ఇది అప్పట్లో భారత్ తలసరి ఆదాయం కంటే దాదాపు రెండు రెట్లు అధికం. అయితే కశ్మీర్‌ను స్వాయత్తం చేసుకోవడమే పాక్ జాతీయ రాజకీయాల ప్రధాన లక్ష్యమయింది. ఆ లక్ష్య సాధనకై భారత్‌కు వ్యతిరేకంగా యుద్ధాలకు తెగబడింది. ఈ యుద్ధాలు, రాజకీయాల వల్ల పౌర, సైనిక పాలకులు పలు విధాల ప్రయోజనాలు పొందారు. అయితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. దేశాన్ని అత్యధిక కాలం ఏలిన సైనికాధికారులు ఇస్లామిక్ భావజాలంతో కశ్మీర్‌ను బూచిగా చూపి పంజాబీలు, సింధీలు, బలూచీలు, పఠాన్లు, మహాజీర్లుగా విడిపోయిన దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టారు. అయితే దానితో పాటు దేశ బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగాన్ని రక్షణ శాఖకు దక్కించుకోవడంలో సఫలీకృతులయ్యారు. సోవియట్ యూనియన్, అమెరికా మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలో పొరుగున ఉన్న అఫ్ఘానిస్థాన్ ఒక పావుగా మారింది. పాక్ సైన్యంలో స్వతహాగా అత్యధికులుగా ఉన్న పఠాన్ల అంశం, అఫ్ఘాన్ లోని పరిణామాలు సహజంగా ఇస్లామాబాద్‌కు అంతర్జాతీయంగా ఒక సముచిత పాత్రను కల్పించాయి. సోవియట్ ఎర్రసేనలను దెబ్బతీయడానికి అమెరికా జిహాద్‌ను ప్రోత్సహించి పాకిస్థాన్‌కు అన్ని రకాలుగా అండగా నిలిచింది. జనరల్ జియా ఉల్ హఖ్ హయాంలో ఈ జిహాద్ ఉగ్రవాదం పరాకాష్ఠకు చేరుకుంది. అమెరికా మద్దతుతో ఇస్లామాబాద్ పాలకులు ఆడింది ఆట పాడింది పాట అయింది. ఇదే సమయంలో పాక్ పాలకులు తాము అనుసరిస్తున్న మత ప్రేరిత భావజాలానికే మరింతగా నిబద్ధమయ్యారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత జిహాద్ నుంచి అమెరికా వైదొలిగినా ఆ భావజాలం మాత్రం అదే విధంగా పాక్ రాజకీయాలు, సమాజంలోనూ దృఢంగా ఉండిపోయింది.

విద్య, మౌలిక వసతుల అభివృద్ధిలోనే కాదు అన్నింటా దేశ పురోగతి క్రమేణా కుంటుపడిపోయింది. విద్యార్థులకు నవీన, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే అంశాల కంటే మధ్య యుగం నాటి ముస్లిం రాజుల యుద్ధాలు వగైరా గూర్చి ఎక్కువగా బోధిస్తారు. నాణ్యమైన విద్యాలేమి కారణాన అక్కడి యువత విదేశీ ఉద్యోగ విపణిలో అవకాశాలను అందుకోలేకపోతోంది. పాకిస్థానీ ప్రవాసుల సంఖ్య 80 లక్షలు కాగా, అదే భారతీయ ప్రవాసుల సంఖ్య ఒక కోటీ 80 లక్షలు (విదేశాలలో పౌరసత్వం కలిగి ఉన్నవారి సంఖ్య దీనికి అదనం). విదేశాలలో భారతీయులు అన్ని రంగాలలో నిపుణులుగా ఉండగా పాకిస్థానీయులు నిమిత్తమాత్ర కార్మికులుగా ఉన్నారు, లేదా చిన్నాచితకా ఉద్యోగాలు చేస్తున్నారు. అవిభక్త భారత్ విభజన అనంతరం భారతదేశం అనతికాలంలోనే శరవేగంగా పురోగమనం వైపు పయనించగా పాకిస్థాన్ మాత్రం మతమౌఢ్యంలోకి జారిపోయింది. ఈ వాస్తవాన్ని గ్రహించే సరికి పాకిస్థాన్‌కు పుణ్యకాలం దాటిపోయింది. దేశం పూర్తిగా దివాలా తీసి ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలోకి పాకిస్థాన్ దిగజారిపోయింది. తాము 75 ఏళ్ళుగా బిచ్చమడుక్కుంటున్నామన్న ప్రధానమంత్రి షహేబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలో వాస్తవం ఉంది. పాకిస్థాన్‌కు 200 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయం చేయడానికి ఖతర్ ముందుకు వచ్చింది. సౌదీ అరేబియా, కువైత్ దేశాలు కూడ పాక్‌ను అన్ని విధాల ఆదుకోవడానికి ముందుకు వస్తున్నాయి. ఇస్లాం అధికారిక మతమైన గల్ఫ్ దేశాలు వివేకంతో మతానికి, పరిపాలన మధ్య స్పష్టమైన విభజన రేఖ గీయడం వలన అన్ని రంగాలలో పురోగమిస్తున్నాయి. సామరస్యం, సహనశీలత భారత పుణ్యభూమిలో స్వతస్సిద్ధంగా ఉంది. ఇది ఒక పార్టీ లేదా ప్రభుత్వం చట్టం చేయడంతో వచ్చింది కాదు. వసుధైక కుటుంబంగా తరతరాలుగా అన్ని సమూహాలను మమేకం చేసుకుని ప్రగతిశీలంగా ముందుకు సాగుతోంది. అలాంటి మనం ఇప్పుడు ధార్మిక భావోద్వేగాలను మాత్రమే కేంద్రంగా చేసుకొని రాజకీయాలు నడపడం, పాలన చేయాలనుకోవడం నిస్సందేహంగా తిరోగమనమే..

# నేరమే అధికారంగా మారుతోందా?

'ఓబుళాపురం అక్రమ మైనింగ్‌కు సంబంధించి గాలి జనార్దన్ రెడ్డిపై కేసు 12 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని సిబిఐ ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ముందు పెండింగ్‌లో ఉండడం దురదృష్టకరం. ఒక నేరానికి సంబంధించి అసలు విచారణే సాగకపోవడం న్యాయవ్యవస్థను అపహాస్యం చేయడమే' అని జస్టిస్ ఎం.ఆర్. షా, కృష్ణ మురారిలతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ వ్యాఖ్యానించింది. దేశంలో న్యాయవ్యవస్థ ఏ విధంగా పనిచేస్తున్నదో ఆ వాఖ్య స్పష్టం చేస్తోంది. అసలు విచారణ ఎందుకు ముందుకు వెళ్లడం లేదో చెబుతూ సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించాల్సిందిగా సిబిఐ కోర్టు జడ్జిని సుప్రీంకోర్టు అసాధారణ రీతిలో ఆదేశించింది. దేశంలోని న్యాయమూర్తులు అందరూ తమ ముందున్న కేసుల విచారణ శీఘ్రగతిన ఎందుకు సాగడం లేదో సీల్డ్ కవర్లలో నివేదికలు ఇస్తే, వాటిని చదివినప్పుడు కళ్లు తిరిగే వాస్తవాలు బయటపడతాయనడంలో సందేహం లేదు. 2011లో ఓబుళాపురంలో అక్రమ మైనింగ్ ఆరోపణపై అరెస్టయిన గాలి జనార్దన్ రెడ్డి కేసుకు సంబంధించి ఆ రోజుల్లో పత్రికల్లో వార్తలు పుంఖానుపుంఖంగా వచ్చాయి. బెయిల్ పొందేందుకై న్యాయమూర్తులను జనార్దన్ రెడ్డి ప్రలోభపెట్టారనే విమర్శలు వచ్చాయి. తనకు రూ.40 కోట్ల మేరకు ముడుపులు ఇవ్వజూపారని నాగమారుతి శర్మ అనే న్యాయమూర్తి న్యాయస్థానానికే చెప్పారు. ఆ తర్వాత జనార్దన్ రెడ్డికి బెయిల్ ఇచ్చినందుకు పది కోట్లు లంచం తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొని అరెస్టయిన పట్టాభిరామారావు అనే మరో న్యాయమూర్తి అనుమానాస్పద స్థితిలో మరణించారు. గాలి బెయిల్‌కు సంబంధించి ముగ్గురు న్యాయమూర్తులను హైకోర్టు సస్పెండ్ చేయాల్సి వచ్చింది. పోనీ ఆ తర్వాతనయినా కేసు ముందుకు సాగిందా అంటే అదీ లేదు. డిశ్చార్జి, క్వాష్ పిటిషన్లంటూ నిందితులు రకరకాల పిటిషన్లు వేస్తూ విచారణను ఆలస్యం చేస్తున్నారని సిబిఐ తరఫు న్యాయవాది అడిషనల్ సొలిసిటర్ జనరల్ మాధవీ దివాన్ గత ఏడాది ఒక సందర్భంలో సుప్రీంకోర్టు ముందు వాపోయారు. 'ఈ కేసులో 300 మంది సాక్షులు ఉన్నారు. ఈ విధంగా విచారణ సాగుతూపోతే అది పూర్తయ్యేందుకు జీవితకాలం పడుతుంది. అందుకు మా క్లయింట్ గాలి జనార్దన్ రెడ్డి ఎందుకు నష్టపోవాలి' అంటూ ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గి సుప్రీంలో బలంగా వాదించారు. గాలి జనార్దన్ రెడ్డి తన స్వంత జిల్లా బళ్లారి వెళ్లేందుకు అనుమతి కూడా పొందారు. 'జనార్దన్ రెడ్డి అత్యంత శక్తిమంతుడు. ఆయన మూలంగా ఒక సిబిఐ న్యాయమూర్తి, మరో ఇద్దరు న్యాయమూర్తులు దెబ్బతిన్నారు. బళ్లారి వెళ్లేందుకు అనుమతిస్తే ఆయనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పిన సాక్షులు ఎదురు తిరుగుతారు. మళ్లీ విచారణ ముందుకు సాగదు..' అని సిబిఐ చేసిన వాదనలు గాలికి కొట్టుకుపోయాయి. 2015లో గాలికి బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు ఇప్పుడు విచారణ ఎందుకు ముందుకు సాగడం లేదని సిబిఐ కోర్టును ప్రశ్నిస్తోంది. దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ముందు



ఇలాంటి కేసులు వచ్చినప్పుడల్లా దేశంలో న్యాయవ్యవస్థతో పాటు అనేక వ్యవస్థలు అపహాస్యం అవుతున్న విషయం స్పష్టమవుతుంది. తన తండ్రి, మాజీ ఎంపీ వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి సిబిఐ విచారణ జరపాలని హైకోర్టు రెండేళ్ల క్రితం ఆదేశించినా ఇంతవరకూ దర్యాప్తు ఒక కొలిక్కి రాలేదని, దర్యాప్తు అధికారులు కూడా ప్రతికూల వాతావరణం ఎదుర్కొంటున్నారని ఆయన కూతురు డాక్టర్ సునీత సోమవారం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం విచారణకు స్వీకరించింది. ఈ దర్యాప్తును ఉన్నత న్యాయస్థానం నేరుగా పర్యవేక్షించాలని, కేసును ఆంధ్రప్రదేశ్ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ పూర్తయ్యేందుకు ఎన్నాళ్లు పడుతుందో చెప్పలేము. ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసుల సంఖ్య ఐదువేలకు చేరుకున్నదని గత ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు నియమించిన అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సర్వోన్నత న్యాయస్థానానికి నివేదికను సమర్పించారు. సుప్రీంకోర్టు ఎన్ని ఆదేశాలిచ్చినా, నిరంతర పర్యవేక్షణ చేస్తున్నా పరిస్థితిలో మార్పు లేదని, పార్లమెంట్‌లోనూ, శాసనసభల్లోనూ నేరచరితులు పెరిగిపోతూనే ఉన్నారని ఆయన తన నివేదికలో వాపోయారు. 2011లోనే పబ్లిక్ ఇంటరెస్ట్ ఫౌండేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులపై ఆరోపణలు నమోదైన ఏడాదిలోపే అవినీతి కేసుల విచారణ జరగాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2012లో వినోద్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో అవినీతికి సంబంధించిన కేసుల్లో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, ఎలాంటి వాయిదాలు వేయకుండా రోజువారీ విచారణలు జరగాలని తెలిపింది. క్రింది కోర్టుల్లో విచారణ జరుగుతున్నప్పుడు క్రాస్ ఎగ్జామినేషన్ పేరుతోనో, మరో కారణంతోనో వాయిదాలు వేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. సాక్షులను ఒత్తిడి చేసేందుకు న్యాయమూర్తులే నిందితులకు సమయాన్ని ఇస్తున్నారని విమర్శించింది. లేని పోని కారణాలతో వాయిదాలు వేయడం విచారణనే హాస్యాస్పదం చేయడం లాంటిదని, చట్టబద్ధమైన పాలన (రూల్ ఆఫ్ లా)ను ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు ఆనాడే స్పష్టం చేసింది. 'న్యాయాన్ని ఒంటరిగా, అనాథగా వదిలివేయలేం' అని వ్యాఖ్యానించింది. నిందితుడు నేరానికి పాల్పడేందుకు తగిన ఆధారాలు ఉన్నాయని న్యాయమూర్తి భావిస్తే వెంటనే నేరారోపణల్ని నమోదు చేయాలని, అందుకు వివరంగా కారణాలు కూడా పేర్కొనక్కర్లేదని 2014లో మరో కేసులో సుప్రీం కోర్టు తెలిపింది. అన్ని డిశ్చార్జి పిటిషన్లను ప్రత్యేక కోర్టు ఒకేసారి చేపట్టి రోజువారీ విచారణ జరిగేలా చూడాలని కూడా ఆదేశించింది. కాని ఈ ఆదేశాలు ఎందుకు అమలు కావడం లేదు? ఎంపీలు, ఎమ్మెల్యేలపై నేరారోపణలు ఉన్నప్పుడు క్రింది కోర్టులు ఏడాది లోపు దర్యాప్తు పూర్తి చేయకపోతే హైకోర్టుకు నివేదిక సమర్పించాలని 2014లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లోధా స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులపై కేసులను వేగవంతంగా పరిష్కరించాలని జస్టిస్ లోధా తర్వాత ప్రధాన న్యాయమూర్తులైన జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ బాబ్డే, జస్టిస్ ఎన్వీ రమణ కూడా వరుసగా చెబుతూనే వచ్చారు. కాని వారి ఆదేశాలు నీటిపై రాసిన రాతలయ్యాయి. విజయ్ హన్సారియా నివేదికల్లో నేరచరితులైన ప్రజా ప్రతినిధుల సంఖ్య పెరిగిపోతూనే ఉన్నది. వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయడం, న్యాయస్థానాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, కేసుల విచారణ ఆలస్యానికి కారణాలను సమీక్షించేందుకు పర్యవేక్షక కమిటీలు నియమించడం మొదలైన అంశాలపై కేంద్రం సుప్రీంకోర్టుకు ఎలాంటి ప్రతిస్పందనా తెలియజేయలేదు. అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌లో ప్రజాప్రతినిధులపై 1339 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కర్ణాటకలో ఎమ్మెల్యేలపై యావజ్జీవ శిక్ష పడదగ్గ కేసులు 58 ఉండగా, వాటిలో 14 కేసులు మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడ్యూరప్ప పైనే ఉన్నాయి. కనీసం నాలుగు కేసుల్లో ఆయనకు పదేళ్ల జైలు శిక్ష పడవచ్చునని అమికస్ క్యూరీ తెలిపారు. గాలి జనార్దన్ రెడ్డిపై కూడా యావజ్జీవ శిక్ష పడదగ్గ ఎనిమిది కేసులు ఉన్నాయని, ఒక కేసులో ఆయనకు ఏడేళ్ల శిక్ష పడవచ్చునని ఆయన తెలిపారు. ఈ కేసులన్నీ ఎప్పుడు తేలాలి? దేశంలో సివిల్ కేసుల కంటే క్రిమినల్ కేసుల సంఖ్య ఎక్కువగా పెరిగిపోతున్నదంటే చట్టం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల గౌరవం కోల్పోతున్నవారి సంఖ్య పెరిగిపోతున్నదనే అభిప్రాయం నెలకొనడమేనని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్వీ రవీంద్రన్ 'అనామలీస్ ఇన్ లా అండ్ జస్టిస్' పేరిట రాసిన ఒక పుస్తకంలో తెలిపారు. 'భారత దేశంలో అత్యధిక నేరాలు రిపోర్టు కావు, రిపోర్టు అయినప్పటికీ నమోదు కావు, నమోదయినప్పటికీ నిజమైన నిందితుడిని గుర్తించి, అరెస్ట్ చేసే బదులు అమాయకులను ఇరికిస్తారు. నిజమైన నిందితుడిని గుర్తించినప్పటికీ, చాలా సార్లు అతడిపై నేరారోపణలు జరగవు, నేరారోపణలు జరిగినప్పటికీ సరైన విధంగా విచారణ జరగదు. విచారణ జరిగినప్పటికీ శిక్ష పడదు. శిక్షపడినప్పటికీ సరైన విధంగా శిక్ష ఉండదు. నేరం రిపోర్టు చేసినప్పటి నుంచీ ఎఫ్ఐఆర్ నమోదు కావడం దర్యాప్తు జరగడం, నేరారోపణ జరగడం, విచారణ జరగడంలో ఎన్నో లోపాలుంటాయి. దీని వల్ల నేరస్థులు స్వేచ్ఛగా బయట తిరుగుతూ కనపడతారు' అని ఒక ప్రముఖ న్యాయవాది అన్న మాటల్ని జస్టిస్ రవీంద్రన్ ఉటంకించారు. భారత దేశంలో 'రూల్ ఆఫ్ లా' అనేది ప్రస్తుతం అత్యంత సవాళ్లను ఎదుర్కొంటోంది. పేదలు, అణగారిన వర్గాలు, ఆదివాసీలు వేల సంఖ్యలో జైళ్లలో ఏళ్లతరబడి మగ్గుతుండగా, పలుకుబడి గలవారు, ధనికులు, వేల కోట్ల మేరకు దేశాన్ని లూటీ చేసిన వారు ఎంత పెద్ద నేరాలకు పాల్పడినా తప్పించుకు తిరగడం స్పష్టంగా కనపడుతోంది. అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు ఈ పరిస్థితిపై తీవ్ర వ్యాఖ్యలు చేసినా మళ్లీ యథాతథ స్థితి అమలు అవుతూనే ఉంటోంది. ఇందుకు కారణం పోలీసులు, సిబిఐ వంటి వ్యవస్థలు అధికారంలో ఉన్న వారి చేతుల్లో ఉండడమే. అయితే న్యాయవ్యవస్థ కూడా ప్రలోభాలకు అతీతం కాదని అనేక సార్లు స్పష్టమయింది. తాను కర్ణాటకలో న్యాయసలహాదారుగా ఉన్నప్పుడు గాలి జనార్దన్ రెడ్డి, యడ్యూరప్పతో పాటు అనేకమంది నేరచరితులపై కేసులు నమోదు చేసేలా చూశారని, కాని తర్వాతి కాలంలో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చిందని ప్రముఖ న్యాయవాది వికాస్ బన్సోడే చెప్పారు. దేశంలో 'రూల్ ఆఫ్ లా' తీవ్ర సవాలును ఎదుర్కొంటున్నదనడంలో సందేహం లేదని ఆయన అన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో అధికారంలో ఉన్నవారు, అధికార వ్యవస్థకు దగ్గరగా ఉన్నవారిపై కేసుల విచారణ ఏళ్ల తరబడి ఆలస్యం కావడం వెనుక ఎవరి హస్తం ఉన్నది? న్యాయవ్యవస్థతో సహా వివిధ వ్యవస్థల్ని ఎవరు ప్రభావితం చేస్తున్నారు? హత్యకేసుల్లో కూడా సిబిఐ అధికారులు ఎందుకు ఒత్తిడి ఎదుర్కొంటున్నారు? దేశంలో ప్రజలకు సరైన న్యాయం జరిగేలా, నేరస్థులకు సకాలంలో శిక్షలు పడేలా, వ్యవస్థలు పనిచేసేలా చేయలేనప్పుడు స్వాతంత్ర్య అమృతోత్సవాల గురించి మాట్లాడడంలో అర్థం లేదు.

## మంచి - చెడు

క్షణికావేశానికి లోను కాకు
కొనితెచ్చు నాపదలు
దూరదృష్టితో ముందుకేగు
దరిచేరవు ముప్పులు

మాయోపాయముల పన్నకు
ప్రాణాపాయము కలిగించు
నిత్యం నిజం పలికిన
నిరంతరం నేను రక్షించు

దురాలోచనలు చేయకు
దహించును కార్చిచ్చుల
దురలవాట్లకు లోను కాకు
హరించును నిప్పుల

అవాంతరాలకు అదిరిపడకు
గాలిలో మేడలు కట్టకు
పగటి కలలతో కాలం గడపకు



ఈ ఆణిముత్యపు పలుకులా చరించిన
వెలిగెదవు మాణిక్యమై జగతిన ...

– జక్కల శివ

## చెలిమి సాగు



వెళ్ళే దారిలో
వేలాడేసిన మొహాల్లో
ఎడారి ఛాయలుంటాయి
దాగివున్న గాయాలుంటాయి
నవ్వుల పువ్వులు కానరావు
నీటి చెమ్మల జాడలు కరువు
నాకెందుకు లెమ్మని దాటి వెళ్లకు

చేసేదేముందని ముందుకు సాగిపోకు
చేయందించి చెలిమి చెయ్యి
చిర్నవ్వుల్ని సాగు చెయ్యి
బృందావనమై
నీ యాత్ర విరబూస్తుంది!

– డా. డి.వి.జి.శంకర రావు,

## ఘనంగా పోషకాహార వారోత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ....లక్ష్మీపురం గ్రామపంచాయతీలోని అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్టులో భాగంగా ఘనంగా సీమంతాల నిర్వహణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత బుధవారం నాడు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఈ సమయంలో అన్ని పోషకాలు ఉన్న ఆహారాన్ని తినాలని పోషకాలు అందుతాయని సంపూర్ణ ఆరోగ్యం తద్వారా బిడ్డకు అన్ని పోషకాలు అందుతాయిని సంపూర్ణ ఆరోగ్యంతో బిడ్డ పుడతారని ఆమె తెలిపారు. విధిగా వైద్యులు సూచించిన ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు, గర్భిణీ స్త్రీలు అందరూ కూడా ఎంతో జాగ్రత్తగా ఉండి ప్రభుత్వ అందిస్తున్న పౌష్టిక ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తప్పనిసరిగా ప్రతిరోజు తీసుకోవాలని ఏ ఒక్కరోజు కూడా పౌష్టికాహారం తీసుకోవడంలో ఎటువంటి అశ్రద్ధ వహించకూడదని గర్భిణీ స్త్రీలు అందరికీ సూచించారు అలాగే, అంగన్వాడి కార్యకర్తలకు సూచిస్తూ మీరు గ్రామాల్లో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలు అందరూ పౌష్టికాహారం అదేవిధంగా సకాలంలో సరైన వైద్య సేవలు చేసుకునే విధంగా పరివేక్షించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగమణి, సిడిపిఓ ప్రమీల, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఉచిత కుట్టుశిక్షణ తరగతులు ప్రారంభం..



తల్లాడ, సెప్టెంబర్ 21 (ప్రజా పాలన న్యూస్): జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో బుధవారం తల్లాడ మండలం కొత్త వెంకటగిరి, బిల్లుపాడు, గూడూరు, రాంచంద్రపురం గ్రామ పంచాయతీలలో ఉచిత టైలరింగ్ తరగతులను జనశిక్షణ సంస్థాన్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం మానవ వనరుల నైపుణ్యాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ వారిచే సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో అన్ని మండలాల్లో, గ్రామాలలో 15 రకాల ఉచిత ట్రైనింగ్స్ కోర్సులు అందించడం జరుగుతున్నదన్నారు. ఖమ్మం జిల్లా లోని మహిళలు , పురుషులు,యువతీ,యువకులు ఈ ప్రోగ్రామ్స్ ను సద్వినియోగం చేసువాలని, స్వయం ఉపాధి పొందాలని, ఆర్థికంగా అభివృద్ధి పొందాలని తెలియజేశారు. ఈసందర్బంగా లబ్దిదారులకు సమగ్రమైన ప్రణాళికతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న రిసోర్స్ పర్సన్స్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనశిక్షన్ సంస్థాన్డైరెక్టర్,రిసోర్స్ పర్సన్స్, స్టాఫ్, గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్స్, సెక్రెటరీస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నరసింహారావు అంతిమ యాత్రలో పాల్గొన్న నాయకులు..



తల్లాడ, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన న్యూస్): సుమారు 50ఏళ్ల పాటు సుదీర్ఘకాలం గ్రామాభివృద్ధికి పాటుపడిన అభివృద్ధి ప్రదాత గణేశుల నరసింహారావుకు గ్రామస్తులు కడసారి వీడ్కోలు పలికారు. తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామ మాజీ సర్పంచ్, గంగదేవిపాడు మాజీ సొసైటీ చైర్మన్ గణేశుల నరసింహారావు మంగళవారం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం గ్రామంలో ఆయనకు అంతిమయాత్ర నిర్వహించారు. స్థానిక టిఆర్ఎస్ నేత గణేశుల రవి ఆధ్వర్యంలో అంతిమయాత్ర ప్రారంభమయింది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన అంతిమయాత్ర సుమారు ఒంటిగంట వరకు గ్రామంలోనే కొనసాగింది. గ్రామంలోని ప్రతి వీధికి యాత్ర కొనసాగింది. గ్రామంలో సర్పంచిగా, సొసైటీ చైర్మన్ గా ఆయన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దీంతో గ్రామస్తులు కూడా భారీగా హాజరై ఆయనకు కడసారి వీడ్కోలు పలికారు. అదేవిధంగా వివిధ పార్టీల నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, పాసం గులపాటి లక్ష్మీనారాయణ, కొ మ్మినేని వెంకటేశ్వరరావు అనుమోలు బుద్ధిసాగర్ తదితర నాయకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. తొలుత నరసింహారావు మృతదేహానికి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, టిఆర్ఎస్ నాయకులు మట్టా దయానంద్ పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మహిళా సమాఖ్య సభ్యుల సమావేశం



బోనకల్, సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మండలంలోని 22 గ్రామాల మహిళా సమాఖ్య అధ్యక్షురాలతో బుధవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సోనీ అధ్యక్షత వహించారు. ఏపిఎం పద్మలత ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఫర్ట్ ఆర్గనైజేషన్ కమ్యూనిటీ ఆర్గనైజర్ కరుణ మాట్లాడుతూ తమ సంస్థ సి ఆర్ వై (చిల్డ్ రైట్స్ అండ్ యు) సంస్థ సహకారంతో మండలంలో పిల్లల కోసం పనిచేస్తున్నట్లు తెలియజేశారు. బాలల యొక్క ప్రాథమిక హక్కుల గురించి తెలియజేస్తూ మండలంలోని ప్రతి గ్రామస్థాయిలో తమ ఆర్గనైజేషన్ పిల్లల కోసం ఏ విధంగా కార్యక్రమాలు చేపడుతుందో తెలియజేశారు. దీనిలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి గ్రామంలో క్లస్టర్ గా విభజించి ప్రతి క్లస్టర్ లో కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్ ను ఏర్పాటు చేసి వారికి ప్రతినెల ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ లో తమ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చేటువంటి కుటుంబాలు ఆ కుటుంబాల్లోని పిల్లలు అందరితో ఏర్పాటు చేసి వారికి ప్రతినెల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయటం వలన ఆ గ్రామస్థాయిలో పిల్లలకు ఏర్పడే ఇబ్బందులను అధిగమించటానికి బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, పిల్లలపై ఏదైనా ఆఘాయిత్యాలు, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారి యొక్క హక్కులు పొందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా బాలికల యొక్క విద్య బాలికలపై జరుగుతున్నటువంటి అఘాయిత్యాల నివారణ కోసం బాలికలకు రక్షణ కల్పించడంలో తమ సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేస్తూ బాలికల రక్షణ కోసం పాటుపడుతున్నట్లు తెలిపారు. ఈ సంఘాలే కాకుండా ప్రాజెక్టు పరిధిలో ఉన్న పిల్లలతోటి కలిపి చైల్డ్ కలెక్టివ్స్ ను ఏర్పాటు చేసి వారికి కూడా ప్రతి నెల ట్రైనింగ్ ఇస్తామని తెలిపారు. దీని ద్వారా ప్రతి గ్రామంలో ఏ పిల్లలకు కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి గ్రామాన్ని చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ గా మార్చుటకు తమ సంస్థ పాటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలి అంటే కమ్యూనిటీలో ఉన్నటువంటి మహిళా సమాఖ్యల యొక్క పాత్ర కూడా చాలా కీలకమని అందుకోసమే మహిళా సమాఖ్య సభ్యులకు బాలల కోసం చేస్తున్న కార్యక్రమాలను తెలియజేస్తున్నట్లు తెలిపారు. బాలల కోసం పనిచేసే క్రమంలో వివిధ రకాలైన స్టేక్ హోల్డర్స్ తోటి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు దానిలో భాగంగానే మండల సమాఖ్య ప్రతినిధుల కు అవగాహన కల్పిస్తున్నామని దీని ద్వారా మహిళా సమాఖ్య సభ్యులు కూడా వీసీపీసీలో కమ్యూనిటీ బేస్ ఆర్గనైజేషన్ లో ఒక మెంబర్ అయి ఉంటారనీ, కనుక వీరికి దీనితోపాటుగా బిపిఎల్ కుటుంబాలకు చెందినటువంటి పిల్లలకు ఆ కుటుంబ సభ్యులకు కావలసిన సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అన్ని గ్రామాల సభ్యులు , ఎఫర్ట్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# “తెలంగాణలో విద్య విధానం - అదుపులేని ఫీజులు’

## అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన తెలంగాణ సామాజిక ఫ్రంట్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్రంలో “ ప్రభుత్వ విద్య పతనం వైపు- ప్రైవేటు విద్య పైనలే ప్రధానం”గా మారిందని,“తెలంగాణలో విద్య విధానం – అదుపులేని ఫీజులు” అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు తెలంగాణ సామాజిక ఫ్రంట్.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో ప్రముఖ సామాజిక వేత్త, అంబేద్కరిస్ట్ జెబి రాజు, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, శివసేన్ లు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెబి రాజు మాట్లాడుతూఅంబేద్కర్ జయంతి ని నాలెడ్జ్ డే గా జరుపుకోవాలని అన్ని దేశాలు ప్రకటించాయని, అంబేద్కర్ అంటేనే విద్య అన్న విషయం అందరికీ గుర్తుకు వస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయాలు అనే రథాన్ని లాగే బాధ్యత యువతదే అన్నారు. విద్య లేకుండా ఏ దేశాభివృద్ధి జరగలేదని, పాలకుల దోపిడీ విధానం వల్లనే మనదేశ విద్యావిధానం దిగువ స్థానం లో, దీనస్థితిలో ఉందన్నారు.విద్యార్థులు తినే అన్నంలో పురుగులు వస్తున్నాయంటే ప్రభుత్వం విద్యపై, విద్యార్థుల సంరక్షణ పై ఎంత శ్రద్ధ పెట్టిందో గమనించవచ్చన్నారు. విద్యార్థి లోకం ఉవ్వెత్తున ఎగిసి పడే సమయం ఆసన్నమైందన్నారు. నూతన విద్యా విధానం ద్వారా ఎస్ సి, ఎస్ టి, బీసీ లకు విద్య లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అటానమి ద్వారా విద్య పేదలకు అధిక భారంగా మారుతుందన్నారు. ఆదాయం పెంచుకోవడానికి తప్ప ఈ అటానమి, నాలుగు సంవత్సరాల డిగ్రీ ల వల్ల పేద విద్యార్థులకు ఎటువంటి లాభం లేదన్నారు. విద్యా వ్యవస్థ లో అస్త వ్యస్థ పాలసీ లను వ్యతిరేకించాలని, యువత భవిష్యత్తు అంధకారంలోకి రాకముందే అందరూ విద్యా వ్యవస్థ లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టాలన్నారు. ఈ విధానం మూలంగా ఎస్.సి, ఎస్టి, బిసి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు విద్యను పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేస్తున్నాయని. ఇది దేశాభివృద్ధికీ తీవ్రవిఘాతం అనేవిషయాన్ని మరిచి కేవలం ప్రైవేట్ విద్యా వ్యాపారుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం వలనవిద్యా ప్రమాణాలు, నైతిక విలువలు, జాతీయభావం మొదలైన విలువలను కోల్పోయి దేశంలోఅభద్రతభావం పెరిగిపోతుంది. ప్రభుత్వ, ప్రైవైట్ విద్యా సంస్థలు పూర్తి నియంత్రణ కోల్పోయాయని .ఈ దుస్థితికి స్వార్ధ నాయకులు, బాధ్యతలేని పాలకులే కారకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి దయాకర్, శివసేన్, తెలంగాణ సామాజిక ఫ్రంట్ అధ్యక్షుడు వెన్నపూజ పరశురాజ్, బొప్పని ఈశ్వర్,వడ్నాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వారి డిమాండ్స్ ఇలా ఉన్నాయి : దేశంలో ఉచిత నిర్భంద విద్యను కేజీ నుండి పిజి వరకు అమలు చేయాలి. ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోని ప్రభుత్వమే నిర్వహించాలి.భారత విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమా ణాలు పెంపొందించాలి. దేశంలో మొత్తం ఒకే విద్యావిధానం ప్రకటించాలి.

# ముదిరాజుల పై దాడులు ఖండించాలి

### రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు అందె బాబయ్య ముదిరాజ్



వికారాబాద్ బ్యూరో 20 సెప్టెంబర్ ప్రజా పాలన : ముదిరాజుల పై దాడులు ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు అందెబాబయ్య ముదిరాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వివేక వాణి పాఠశాల ఆవరణలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా పరిధిలోగల నవాబ్ పేట్ మండలంలోని పులుమామిడి గ్రామానికి చెందిన తెలుగు రాఘవేందర్ తల్లిదండ్రులు తెలుగు భారతమ్మ చంద్రయ్య తెలుగు రాఘవేందర్ భార్య గాయత్రీలపై అమానుషంగా విచక్షణ రహితంగా దాడులు చేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని తెలిపారు. తెలుగు రాఘవేందర్ తనకు ఉన్న ఒకటిన్నర ఎకరా పొలంలో ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నారు తెలుగు రాఘవేందర్ లేని సమయంలో రాఘవేంద్ర తల్లిదండ్రులను భార్యను అమానుషంగా క్రూరంగా మానవ సమాజానికి సిగ్గుచేటుగా తలవంతులు తెచ్చే విధంగా దాడులు చేయడం హేయమైన చర్య అని చెప్పారు ముదిరాజులు సౌమ్యులు ఎవరితో గొడవకు దిగరని విర్రవీగుతూ వారిపై దాడులు చేయడం అమానుషమని అన్నారు ముదిరాజులు తెగిస్తే తట్టుకోలేరని హెచ్చరించారు ఎస్పై భరత్ రెడ్డి అండదండలతో టీఆర్ఎస్ ఎంపీటీసీ భర్త రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వంటరి వారిని చూసి చావుకూరల్లోకి వెళ్ళే విధంగా కర్రలతో రాళ్లతో కొట్టారని స్పష్టం చేశారు. దాడులు చేసిన వారిపై 32 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. దాడులు చేసిన వారిలో ఐదుగురు ఉంటే ఇద్దరిపై కేసు నమోదు చేయడం పోలీస్ వ్యవస్థకు మచ్చలా నిలుస్తుందని వెల్లడించారు. దాడులు చేసిన వారిపై చట్టపరంగా శిక్షించకుంటే రాష్ట్రవ్యాప్తం ముదిరాజులందరూ పులుమామిడి గ్రామములో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవా సమితి అధ్యక్షుడు సత్యం ముదిరాజ్ ముదిరాజ్ యువసేన రాష్ట్ర కార్యదర్శి దుద్యాల రమేష్ ముదిరాజ్ ముదిరాజ్ యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగతి అశోక్ ముదిరాజ్ కొరివి కృష్ణ స్వామి సేవా సమితి వికారాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు షాపురం అనంతయ్య ముదిరాజ్ వివేకవాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ నాగయ్య ముదిరాజ్ నారాయణపురం మహేంద్ర ముదిరాజ్ నవపేట్ మండల ముదిరాజ్ అధ్యక్షుడు దెక్కమానయ్య ఉపాధ్యక్షుడు నాగభూషణం తదితర ముదిరాజులు పాల్గొన్నారు.

## పారుపల్లి మిత్ర బృందం ఆధ్వర్యంలో ఎమ్మెస్సార్‌కు ఘన సన్మానం



మధిర సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో బుధవారం నాడుపివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత ఉద్యోగ సంఘ అధ్యక్షులు శ్రీ పారుపల్లి వెంకటేశ్వరరావు, తన మిత్ర బృందం కలిసి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ మేడేపల్లి శ్రీనివాసరావును పూలమాల, దుస్సాలువ, మెమొంటో అందిస్తూ ఘనంగా సన్మానించారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డు తీసుకోవటంతో శ్రీనివాసరావు బాధ్యత పెరిగిందని మున్ముందు కూడా ఇంకా శ్రమించి పాఠశాలకు మధిర మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి, ఎంపిటిసి అడపాల వెంకటేశ్వర్లు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీ మేడిశెట్టి రామకృష్ణారావు, విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ కాలం వీరభద్రం, శ్రీ అన్నెం కోటేశ్వరరావు, శ్రీ బాహాట%శీ% సత్యనారాయణ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరిన మృత దేహం



జన్నారం, సెప్టెంబర్ 21, ప్రజాపాలన: ఎన్నో అశాలతో కుటుంబాన్ని పోషించాలనే గల్ఫ్ ఒమన్ సలాలకి వేళ్లి మండలంలోని మురిమడుగు వాసి కొండ రాజన్న గుండె పోటుతో వారం రోజుల మృతి చెందడం జరిగిందని బుధవారం స్వగ్రామం చేరిందని మురిమడుగు గల్ఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు పూడూరి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ ఎర్పాటు చేసిన మాట్లాడుతూ బ్రతుకు దేరువు కోసం గల్ఫ్ దేశం వెళ్లి చనిపోవడం తోటి అతని కుటుంబం అర్తికంగా వీదిన పడింది, స్థానికులు కన్నీరు మన్నీరుగా వీలపించారు. మరణించిన కొండ రాజన్నకు భార్య సత్తవ్వ ఇద్దరు కుమారులు, ఒక కుతూరు ఉన్నారు.ఒమన్ దేశంలో కొండ్ర రాజన్న చనిపోయిన రోజు నుండి మృతి దేహం వెంటే ఉంటూ తోటి గల్ఫ్ కార్మికుడైన మురిమడుగు గ్రామవాసి పడిగెల రాజన్న మృతి దేహంతో ఇంటికి తీసుకువచ్చే వరకు వెంటే వచ్చాడు. అతని సహకారం, కృషి ఎనలేనిదని అన్నారు. మురిమడుగు గల్ఫ్ అసోసియేషన్ సభ్యుడు పందిరి రవి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 8 ఏళ్ల క్రితం తమ ప్రభుత్వం, అధికారంలోకి రాగానే గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు,ఐదు వందల కోట్ల రూపాయలుతో ఎన్నారై పాలసీ (ఎన్అర్ఐ పాలసీ) ప్రకటిస్తామని మాట ఇచ్చాడు. ఇప్పటి వరకు ఏ కుటుంబాన్ని ఆదుకున్న సందర్భాలు పోలేదని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి. చనిపోయిన గల్ఫ్ కార్మికుడు కొండ్ర రాజన్న కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పూడూరి సతీష్, పడిగెల రాజన్న, పందిరి రవి, చిట్యాల చంద్రయ్య, సాకపురం శంకర్, ఆసంపేల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేసిన కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి :బుదవారం రోజున తుర్కయంజాల్ మున్సిపాలిటీ తుర్కయంజాల్ లో గవర్నమెంట్ స్కూల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్ అలాగే మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ 11వ వార్డు కౌన్సిలర్ గుండా భాగ్యమ్మ ధనరాజు అలాగే ప్రధానోపాధ్యాయులు రామదాసు కొండలు రాధిక ప్రభావతి నరసింహ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

# రైతు వేదికలో సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ



మధిర రూరల్సెప్టెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారునియోజకవర్గ వ్యాప్తంగా కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధి నుండి పేదలకు అందిస్తున్నాం రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసు మేరకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చోరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నేరుగా లబ్ధిదారులు పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు రైతు వేదిక లో 40 మంది లబ్ధిదారులకు రూ. 13,44,500/- లక్షల రూపాయల విలువ గల చెక్కులు పంపిణీ చేశారునిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసా గా మారిందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. పట్టణ మండల పరిధిలో మొత్తం 40 మంది లబ్ధిదారులకు రూ. 13,44,500- లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు నేరుగా పంపిణీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు అసలు సి ఆర్ ఎం ఈ అనేది ఉందని దానికి దరఖాస్తు చేసుకుంటే ఆర్థిక సహాయం అందుతుందని కూడా తెలియకుండా ఉందని కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నిరుపేద కుటుంబాలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిలో పెట్టుకొని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన అనంతరం సీఎం సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు అందులో భాగంగానే మధిర నియోజకవర్గంలో ఇప్పటి వరకు వేలాది మందికి కోట్ల రూపాయలను ఆర్థిక సహాయం గా అందించాం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పార్టీ, పార్టీ ముఖ్య నాయకులు పట్టణ మండల అధ్యక్షులు రావూరి శ్రీను వెంకటేశ్వరావు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరావు టిఆర్ఎస్ నాయకులు వెంకన్న అరిగే శ్రీను మాధవి అప్పారావు, రాఘవ భాస్కర్ రెడ్డి జీవీ రెడ్డి కళ్యాణి కిరణ్ ఖాదర్ వాటి కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తప్పుడు విద్యుత్ బిల్లు పై చేసిన పిర్యాదు పట్టించుకోవడం లేదు



జన్నారం, సెప్టెంబర్ 21, ప్రజాపాలన: మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన చటుపల్లి లింగయ్య తనఇంటికి వున్న విద్యుత్ మీటరు తక్కువ యూనిట్లు కాల్చిన కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని, విద్యుత్ అధికారులకు పలు సార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జన్నారం సబ్ స్టేషన్ ఏఈ జేఈ, విద్యుత్ అధికారులు తన ఇంటి వద్ద వున్న విద్యుత్ మీటర్ ను సరిచేసి ,, కొత్త మీటరు పెట్టె తన సమస్యను పరిష్కరించాలని అయన కోరారు.

## మాటూరు ఉన్నత పాఠశాలకు సైకిల్ స్టాండ్ నిర్మించిన పారుపల్లి మిత్ర బృందం



మధిర రూరల్ సెప్టెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో గురువారం నాడుమాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులలో సైకిల్ స్టాండ్ లేక ఇబ్బందులు పడటం గమనించిన పివిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ పారుపల్లి వెంకటేశ్వరరావు తన మిత్రబృందం సహాయంతో సైకిల్ స్టాండ్ నిర్మించి, ఈరోజు గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి,శ్రీ పారుపల్లి వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా సైకిల్ స్టాండ్ ప్రారంభం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయి కృష్ణమాచార్యులు తెలిపారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామస్తులు చేయూతనిస్తే అన్ని ప్రాథమిక అవసరాలను తీర్చుకొని మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. సైకిల్ స్టాండ్ నిర్మాణంలో తమ వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం చేసిన మిత్రులు విశ్రాంత ఉపాధ్యాయులు కాలం వీరభద్రం , బాహాటం సత్యనారాయణ రాజు, అన్నెం కోటేశ్వరావు , సన్నిధానం లక్ష్మీ నరసమ్మ కు అభినందనలు తెలియజేశారు. అనంతరం పారుపల్లి బృందం ఆంగ్ల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, గణిత ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావులను పూలమాల, దుస్సాలువాలతో సన్మానించి మెమొంటో అందజేయడం జరిగింది. అనంతరం పాఠశాల సైకిల్ స్టాండ్ కు ఆర్థిక సహాయం చేసిన దాతలు శ్రీ పారుపల్లి వెంకటేశ్వరరావు, గ్రామస్తులు గ్రామ సర్పంచ్ లీలావతి వారిగా అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు ఈ కార్యక్రమం కాలం వీరభద్రం, బాహాటం సత్యనారాయణరాజు, అన్నెం కోటేశ్వరావులను గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి, ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేడిశెట్టి రామకృష్ణారావు మరియు పాఠశాల సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9866027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |


## రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సారధ్యంలో టిఆర్ఎస్‌తోనే నా ప్రయాణం: మళ్లీ తెరాస గూటికి చుక్కపల్లి బాలాజీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.బూర్గంపాడు: రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సారధ్యంలో టిఆర్ఎస్ తోనే నా ప్రయాణమని చుక్కపల్లి బాలాజీ స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెరాస పార్టీలోనే ఉన్నానని బిజెపి మాజీ మండలాధ్యక్షుడు చుక్కపల్లి బాలాజీ వెల్లడించారు .ఈనెల 16న మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బూర్గంపహాడ్ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, మండల తెరాస నాయకత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో తాను తెరాస లో చేరానని వివరించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అని తెలిపారు . మరుసటి రోజు బిజెపి జిల్లా నాయకులు కోనేరు చిన్ని మాట్లాడడం జరిగింది. తన ప్రమేయం లేకుండానే పార్టీ కండువా కప్పుకోవడం జరిగిందని అన్నారు. తాను తెరాస పార్టీలోనే ఉన్నానని తనకు బిజెపికి సంబంధం లేదని అభివృద్ధికి ఆకర్షితమై తెరాస పార్టీ లో చేరడం జరిగిందని పునరుద్ఘాటించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ మారనని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న తెరాస పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు

## విద్యుత్ అంతరాయానికి చెక్ పెట్టిన సారపాక విద్యుత్ శాఖ అధికారులు...



. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,బూర్గంపాడు మండలం, సారపాక గ్రామం.. గతంలో సారపాక పట్టణంలో 33 కెవి ఈన్కమింగ్ లో నిరంతర అంతరాయం ఉండేది. ఇప్పటివరకు రెండు పీడర్ల మీద . విద్యుత్ ఇన్కమింగ్ ఉండేది సీతారాంపట్నం ఎటపాక ఇన్కమింగ్ లో విద్యుత్ శక్తికి అంతరాయం ఉండేది జిల్లాస్థాయి అధికారులు చొరవ తీసుకొని ఈరోజు నూతనంగా క్రొత్త లైను చార్జ్ మణుగూరు నుంచి 33 కెవి సారపాకకు తీసుకోవడం జరిగినది ఇక ఈరోజు నుంచి సారపాకలో 33 కెవికి ఎటువంటి అంతరాయం ఉండదని విద్యుత్ విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు.. విద్యుత్ శక్తికి అంతరాయం లేకుండా చేసిన అధికారులపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు కార్యక్రమంలో భద్రాచలం %ాణ% వేణు. సారపాక %ాజు%. ఉపేందర్ మరియు బూర్గంపాడు సబ్ ఇంజనీర్ .తరుణ్ కాంట్రాక్టర్. నారాయణ మరియు మండల స్థాయి విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు

## కేంద్ర రాష్ట్రాలు నిధులపై సమాచారం తెలుసుకుంటున్న బిజెపి పార్టీ




మధిర రూరల్ సెప్టెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో బుధవారం నాడు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వంగవీడ గ్రామంలో లిసమాచారం హక్కు చట్టంపలు పలు మండలంలో ఉన్న గ్రామాలల్లో,లికేంద్ర, మరియు రాష్ట్ర ప్రభుత్వంలి నుండి,వచ్చిన నిధుల వివరాలు వాటి ఖర్చులు కు సంబందించిన లిపూర్తి సమాచారం ఇవ్వాలని ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయం లో ఉన్న కార్యదర్శి ని కలసి కోరటం జరుగుతుంది,ఈ కార్యక్రమం లో బీజేపీ దళిత మోర్చా కార్యదర్శి, లిపెరుమాళ్ళపల్లి విజయరాజు,లి మధిర అసెంబ్లీ కన్వీనర్, లిఏలూరి నాగేశ్వరావు,లి రూరల్ మరియు పట్టణ అధ్యక్షులు, లిపాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, మోహనరావు, శ్యామ్, శ్రీకాంత్,మార్క్ వా ప్రదీప్‌లి, మరియు వివిధ గ్రామాలల్లో బూత్ కమిటీ అధ్యక్షులు, పాల్గున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎస్సై..




ఏన్కూరు, సెప్టెంబర్ 21 (ప్రజా పాలన న్యూస్):ఉసిరికాయల పల్లి లో వాటర్ స్పోర్ట్స్ స్కూల్, బోయినపల్లిలో 5 వ తరగతి ప్రవేశాల కొరకు నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు మాలోత్ జీవన్ కుమార్, అజ్మీర కార్తీక్, బానోత్ కార్తీక్, బానోత్ రక్షిత్ లు రాష్ట్ర స్థాయి సెలక్షన్స్ కొరకు అర్హత సాధించారు. ఎంపికైన విద్యార్థులను బుధవారం ఏన్కూర్ ఎస్సై సాయికుమార్ అభినందించారు. ఈ విద్యార్థులకు 22న హైదరాబాద్ లో సెలెక్షన్స్ ఉంటాయని ప్రిన్సిపాల్ దాసరి రమేష్ తెలిపారు.ఏన్కూర్ మండలం నుండి వాటర్ స్పోర్ట్స్ స్కూల్ కి ఎంపిక కావడం ఇదే మొదటి సారి కావడం గర్వకారణం అని, భవిష్యత్ లో తిమ్మరావుపేట గ్రామం క్రీడావేదికగా అనేకమంది విద్యార్థులను సైనిక్ స్కూల్, స్పోర్ట్స్ స్కూల్ లలో ప్రవేశాలు పొందుటకు వేదికగా నిలుస్తుందని ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్ ఆశభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో పిఈటి శోభన్, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ వర్దంతి కి నివాళులు

**చైర్పర్సన్ డా. బోగ. శ్రావణి ప్రవీణ్**



జగిత్యాల, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): కొండ లక్ష్మణ్ బాపూజీ వర్దంతి సందర్భంగా పట్టణ అంగడి బజార్ వద్ద వారి విగ్రహానికి మున్సిపల్ ఛైర్పర్సన్ డా. బోగ. శ్రావణి ప్రవీణ్ పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర సాధనలో వారి కృషి మరువలేనిది అని వారి విశిష్టత గురుంచి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘము, అధ్యక్షులు ఆకు బత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చింతకింది రవి చందు, ప్రధాన కార్యదర్శి తాటిపాముల వినోద్ కుమార్, సహాయ కార్యదర్శి బోగ రాజు, కౌన్సిలర్స్ అల్లె గంగాసాగర్, దాసరి లావణ్య ప్రవీణ్, సేవా సంఘముమాజీ అధ్యక్షులు సిరపురం జితేందర్, కార్యవర్గ సభ్యులు, బొద్దున రాజేష్, చెటుపెల్లి గణేష్, మ్యాన రమేష్, ద్యావనపెల్లి రాజేందర్ తదితరులున్నారు.

## రైల్వే భూ నిర్వాసిత రైతులని అన్ని విధాలుగా ఆదుకుంటాము...


**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారితో బుధవారం నాడు మణుగూరు బొగ్గు రవాణా కోసం నిర్మించినటువంటి రైల్వే లైన్ నిర్మాణంలో భూములు పోయినటువంటి రైతులు ప్రత్యేక సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ వారు తమ భూములు కోల్పోయామని ఇప్పటివరకు కూడా ఎటువంటి నష్టపరిహారం మాకు అందలేదని రేగాకాంతారావు గారి దగ్గర సమావేశంలో వివరించారు. ఇకనైనా ప్రభుత్వం ఆదుకొని మాకు త్వరితగతిన నష్టపరిహారం ఇప్పించవలసిందిగా భూనిర్వర్సితులు కోరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు గారు మాట్లాడుతూ రైల్వే భూ నిర్వాసిత రైతులని అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వంతోని మాట్లాడి మెరుగైన ప్యాకేజీ అందించేందుకు కృషి చేస్తానని, రైతులకు భరోసా కల్పించారు...

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## మలుపు



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ ఛైర్మన్**

దేనికైనా ఒక కట్టడి అవసరం. నైతిక మద్దతు అవసరం. హాస్టల్లో ఇతరుల ప్రవేశించకుండా రూల్స్ రూపొందించాలి అని ఎక్కువమంది వార్డెన్‌లు వాదించారు. అలా వార్డెన్‌ల ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు, సస్పెన్షన్లు, బిల్లులు సకాలంలో పాస్ కాకపోవడం, బడ్జెట్‌లు సకాలంలో విడుదల కాకపోవడం మొదలైన అనేక సమస్యలు చర్చకు వచ్చాయి. తీర్మానాలు చేయడం జరిగింది. వాటిని ఆయా జిల్లా కలెక్టర్లకు ఎక్కడికక్కడ అందజేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్ర నాయకత్వం సెక్రటేరియేట్‌లో అధికారులను కలవాలని సంక్షేమ మంత్రులను కలవాలని, ఈ డిమాండ్లతో విజ్ఞాపన పత్రాలు ఇవ్వాలని తీర్మానించాము.

తీర్మానాలైతే చేశాము గానీ, ఎంతమంది ఎన్ని జిల్లాల్లో అవి ఆచరణలో పెట్టారో సమాచారం అందలేదు. అప్పుడు ఇంతగా ఫోన్‌లుగానీ, సమాచారాలు గానీ ఉండేవి కావు. వార్డెన్‌లకు ఫోన్‌లు ఉండేవి కాదు. ఉత్తరాలు రాసుకోవడం, ప్రత్యక్షంగా కలుసుకోవడం తప్ప వేరే మార్గం ఉండేది కాదు.

అలా సుభాష్ నగర్ వార్డెన్ సాయన్న, సముద్రాల భూమయ్య వార్డెన్, కె. పోచయ్య వార్డెన్, మ్యాకల లక్ష్మయ్య వార్డెన్, జమ్మికుంట ఉప్పలయ్య వార్డెన్, జె. పోచయ్య వార్డెన్, జనార్ధనరావు వార్డెన్, సొతుకు నర్సయ్య వార్డెన్ వార్డెన్‌ల సంఘం కోసం కృషి చేశారు.

చందర్‌రావు కాలేజి హాస్టల్ వార్డెన్‌గా ఉద్యోగానికెక్కి ప్రమోషన్లు మీద సోషల్ వెల్ఫేర్‌లో డిప్యూటి డైరెక్టర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. సాయన్న సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా రిటైర్ అయ్యారు. 1970లో అపాయింట్ అయిన సముద్రాల భూమయ్య వార్డెన్, 1972లో అపాయింట్ అయిన కె. పోచయ్య వార్డెన్, 1973లో అపాయింట్ అయిన ఎం. లక్ష్మయ్య వార్డెన్, 1970లో అపాయింట్ అయిన సతుకు నర్సయ్య వార్డెన్ కుటుంబాల మధ్య స్నేహం. రిటైరైనప్పటికీ కొనసాగుతున్నది. వారి పిల్లల చదువులు, పిల్లల గురించి ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటాము. కలుస్తూ ఉంటాము. కొందరు కీర్తిశేషులయ్యారు.

సుశీల, పుష్పలత, సరోజ, లక్ష్మి, హేమలత, సునీత తదితర మ్యాట్రెన్లు కూడా చురుకుగా సమావేశాల్లో పాల్గొనేవారు. పి. నారాయణ, జె. పోచయ్య, మంతని వెంకయ్య, ఇ. రాధాకిషన్, సిరిసిల్ల రాజన్న, జనార్ధన్‌రావు, జి. వెంకటస్వామి, సాధిక్ హుస్సేన్, ఎల్. లచ్చన్న, టి. లక్ష్మీనారాయణ, లింగయ్య, కార్ఖానా గడ్డ రాజయ్య తదితరులు యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు.

అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా రిటైరైన మిత్రుడు వెంకటస్వామి 1976లో అపాయింట్ అయ్యాడు. బిల్లులు ఎలా చేయాలో నేర్చుకోడానికి ఎలుగందులకు వచ్చేవాడు. మహదేవ్‌పూర్‌లో పని చేసేవాడు. ఇన్‌స్పెక్షన్‌కు వచ్చినప్పుడు హాస్టల్లో లేడని డైరెక్టుగా ఉద్యోగంలోంచి తీసేశారు. అధికారులను కలిసి మాట్లాడి, తిరిగి ఉద్యోగంలోకి నియమించేటట్టు చేయడం జరిగింది. ఆయన సోషల్ ఆఫీసర్‌గా ప్రమోషన్ పొంది రిటైర్ అయ్యారు. ఇలా అందరూ కలిసి పనిచేసి అధికారుల ఒత్తిడిని తట్టుకుని నిలబడ్డారు. ఏ గెజిటెడ్ ఆఫీసరైనా హాస్టల్‌ను సందర్శించి తనిఖీ చేయవచ్చు అనే అధికారాలు ఇవ్వడంవల్ల, అధికారుల వేదింపులు, మానసిక ఒత్తిడి చాలా ఎక్కువ. దాంతో కొంతమంది ఆ ఒత్తిడులు భరించలేక మద్యపానానికి అలవాటయ్యారు. వారి ఆరోగ్యాలు చెడిపోయాయి.

తెలంగాణ రాష్ట్ర వార్డెన్స్ అండ్ మ్యాట్రెన్స్ మహాసభ జరిగిన తర్వాత జిల్లా అధికారులు వార్డెన్‌ల ఐక్యతను విచ్ఛిన్నం చేయడం కోసం హాస్టల్లమీద ఇన్‌స్పెక్షన్ల పేరిట దాడులు చేయటం పెంచారు. పాత చార్జీ మెమోలను, పాత కేసులను వెలికి తీసి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. వాటికి పెద్ద ప్రభాకర్‌చేత జవాబులు రాయించి ఇచ్చాము.

జనవరి 26 గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నాము. స్కూల్లో ఆటల పోటీలు, పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను చక్కగా నిర్వహించారు.

ఫిబ్రవరిలో ఒకటవ తేదీన ధర్మపురినుండి ఖాసీం రజా జిల్లా పరిషత్ నుండి తెలుగు పండిట్‌గా ఎంపికై ఎలుగందులకు వచ్చాడు. ఖాసీం రజా నాకు ఒక సంవత్సరం జూనియర్. డీఓఎల్, బీఓఎల్ చేసి తెలుగు పండిట్ ట్రైనింగ్ కూడా చేసి సెకండ్ గ్రేడ్ తెలుగు పండిట్‌గా వచ్చాడు. పాత పరిచయంతో అనేక విషయాలు మాట్లాడుకున్నాము. నేను బీఓఎల్‌లో హిందీ పరీక్ష ఒకటి మిగిలిపోయింది అని చెప్పడంతో ఫీజు కట్టు, బీఓఎల్ పాసైతే ట్రైనింగ్ చేయవచ్చు. అదనపు ఇంక్రిమెంట్లు వస్తాయి అన్నాడు.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

## నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం: పెద్దపల్లి డీసీపీ రూపేష్



ప్రజాపాలన బ్యూరో, సెప్టెంబర్ 21, పెద్దపల్లి:నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి డీసీపీ రూపేష్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జోన్ ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ, భీముని పట్నం ప్రాంతం లో గోదావరిఖని ఏసీపీ గిరి ప్రసాద్, పెద్దపల్లి ఏసీపీ సారంగపాణి లతో కలిసి ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి , ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు ఆరు వందల మంది కార్మికుల వ్యక్తిగత వివరాలు సేకరించారు. వారిని ఫేస్ రికగ్నిషన్ సిస్టం యాప్ ద్వారా, వేలిముద్రలు తీసుకొని గతంలో ఏదైనా నేరాలు ఉన్నాయా అనే విషయాన్ని చెక్ చేశారు. వారు నివాసం ఉండే ఇళ్లను, చుట్టూ ప్రక్కల ప్రాదేశాలలో సోదాలు చేశారు. వారి వద్ద ఉన్న వాహన పత్రాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ రూపేష్ మాట్లాడుతూ ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం పై ఆరా తీయడం జరుగుతుందని తెలిపారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్లు రమేష్ బాబు, రాజ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ అబ్జాలోద్దీన్ , మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ , సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ జీవన్, సబ్ డివిజన్ ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ సిబ్బంది పోలీస్ హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ పదవ వర్ధంతి





మహబూబ్నగర్ (డిస్ట్రిక్ట్) నవాబు పేట్(మండల్) సెప్టెంబర్21 ప్రజా (పాలన ప్రతినిధి.) మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొండ లక్ష్మణ్ బాపూజీ పదవ వర్ధంతి ని పద్మశాలి మండల అధ్యక్షుడు లింగం ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగిల్ విండో చైర్మన్ మాడేమో నర్సింహులు. సర్పంచ్ గోపాల్ గౌడ్ మండల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ మెండే లక్ష్మయ్య. మాడెమోని నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొండ లక్ష్మణ్ బాపూజీ ఎన్నో ఉద్యమాలు చేశాడన్నారు 1969 ఢిల్లీలో తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మొట్టమొదటి వ్యక్తి మన కొండ లక్ష్మణ్ బాపూజీ అన్న అన్నారు అలాగే 1969 నవంబర్ 1 నుంచి 2012 నవంబర్ 1 ప్రతి సంవత్సరం నవంబర్ 1న 40 సంవత్సరాల పాటు తన తెలంగాణ పోరాటం కోసం నిరాహార చేసిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు పద్మశాలిల కోసం జాతీయస్థాయిలో సంఘాన్ని ఏర్పాటు చేశారు పేద చేనేత విద్యార్థుల కోసం హాస్టల్ భవనాన్ని ఏర్పాటు చేశాడు చేనేత కార్మికులకు అండగా ఉంటానని నర్సింలు అన్నాడు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శీను. పండర్నాథ్. సురేష్. పెంటయ్య. యాదగిరి. మాజీ సర్పంచ్ నర్సింలు. మాజీ ఎంపిటిసి రమేష్. ఆంజనేయులు. నర్సింలు. చౌదూర్ ఆంజనేయులు. శ్రీరామ్ నరేష్. శ్రీరామ్ వెంకటేష్. బాలరాజ్. స్వామి. ఆనంద్. సత్యం. కొండయ్య. పద్మశాలి కుల బాంధవులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ సమావేశం



మధిర సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానికమధిర మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు అధ్యక్షతన మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మార్కెట్ యాడ్ చైర్మన్ మాట్లాడుతూ. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చి జరిగినట్లు అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జంగా రవికాంత్, డైరెక్టర్లు గుర్రాల పెద్ద సైదిరెడ్డి,గొండెల ముత్తయ్య, షేక్ బాబు, పొట్టి పింజర చిట్టిబాబు, ఆవుల ముత్తయ్య, పోతురాజు వెంకటేశ్వర్లు, కొనకంచి నాగరాజు, అనుములు సాంబశివరావు, అధికారులు ప్రథమ శ్రేణి అధికారి చౌడారెడ్డి, తృతీయ శ్రేణి అధికారి లక్ష్మి, అసిస్టెంట్ సూపర్వైజర్ జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కార్యదర్శి ముల్కలపల్లి వెంకటేశ్వర్లు**



బెల్లంపల్లి సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలోని పులిమామిడి గ్రామంలో ముదిరాజు వృద్ధ దంపతులపై దాడి చేసిన ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి అతని కుటుంబ సభ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కార్యదర్శి ములకలపల్లి వెంకటేశ్వర్లు, అతని అనుచరులు బుధవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు, జీవనోపాధి అయినా భూమిని బలవంతంగా తమకు అమ్మాలని ఒత్తిడి చేస్తూ దాడులు సైతం చేస్తూ భూములు కాజేయాలని చూస్తున్న రామకృష్ణారెడ్డి అతని అనుచరులు, కుటుంబ సభ్యులపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి, టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. చావు బ్రతుకుల్లో ఉన్న ముదిరాజు దంపతులకు ఏదైనా జరగరానిది జరిగితే, రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. సంఘటన జరిగిన వెంటనే స్పందించిన రాష్ట్ర ముదిరాజు నాయకులకు, ముదిరాజ్ జర్నలిస్టుల నాయకులకు, వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు ఎక్కడ ఏ సంఘటన ముదిరాజులపై జరిగిన ముదిరాజులందరూ మూకుమ్మడిగా సమస్యను ఎదుర్కోవాలని అప్పుడే మన విలువ మిగతా వారికి తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ములకలపల్లి వెంకటేశ్వర్లు, మంచిర్యాల జిల్లా ముదిరాజ్ మహాసభ సభ్యులు దండేని ఐలయ్య, నూనే రవీందర్, పోలవేన కనకయ్య, పేట మల్లయ్య, తాళ్ళ కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్: వాసిరెడ్డి రామనాథం



మధిర సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలుగుజాతి ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్శాసనసభలో ప్రతిపాదించిన ఈ విషయంపై సీఎం జగన్ పురోనారోచన చేసి బిల్లును వెనక్కి తీసుకోవాల్సిందిగా టిడిపి నాయకుల డిమాండ్ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, టిడిపి నాయకులుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావుస్ఫూర్తితో విజయవాడలోని గల ఎన్టీఆర్ విశ్వవిద్యాలయాన్ని వైఎస్సార్ యూనివర్సిటీగా పేరు మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల జిల్లా రాష్ట్ర నాయకులు వీరమాచినేని నాగాసులోచన, శేఖర్ బాబు, మల్లాది హనుమంతరావు, మార్నీడి పుల్లారావు వంకాయలపాటి, వంగాల రామకోటి, నాగేశ్వరరావు, మేడేపల్లి రాణి, చెరుకూరు కృష్ణారావు, గడ్డం రమేష్, చెరుకుమల్లి విజయ్ కుమార్, ఎం రత్నకుమారి, గడ్డం మల్లికార్జున్ ,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇందన్ పల్లి లో ఉచిత అరోగ్య వైద్య శిబిరం



జన్నారం, సెప్టెంబర్ 21, ప్రజాపాలన: మండలంలోని ఇందన్ పల్లి గ్రామంలో ఉచిత అరోగ్య వైద్య శిబిరాన్ని ఎర్పాటు చేయడం జరిగిందని మండల వైద్యాదికారి ప్రసాద్ రావు అన్నారు, బుధవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల ఇందన్ పల్లి గ్రామంలో సీజనల్ వ్యాదుల వ్యాప్తి నివారణ కోసం అరోగ్య వైద్య శిబిరం ఎర్పాటు చేశారు, ఈ సందర్భంగా స్థానిక రోగులను పరీక్షించి మందులు గోలీలు ఇచ్చారు, ఇంటి పరిసరాల అవరణలో నీటి నిల్వలు నుండకూడదని తెలిపారు, మురికి గుంట్టలు తీసివేయాలి, నీటి గుంట్టల వలన దోమలు ఈగలు తయారు అవుతాయి, ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి నిల్వలు ప్రదేశాలు గుర్తించి దోమలు రాకుండ అందులో పినాయిల్ వేయించాలని తెలిపారు, మురికి కాల్వల్లో పూడిక తీసి వేయాలని ఇంటిలో నిల్వ ఉన్న నీటిని దోమలు ఈగలు రాకుండ జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో వి పద్మావతి ఎచ్ఎ, పి సుశీల ఎచ్ఎస్, టి పోచయ్య ఎచ్ఎ, ఆశ వసంత ఎచ్ఎ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో బుధవారం నాడు కృష్ణాపురం గ్రామంలో కర్నాటి సందీప్ కల్పనా కుమార్తె చిరంజీవి దీక్ష మొదటి పుట్టినరోజు సందర్భంగా అక్షంతలు వేసి దీవిస్తున్న అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామారావు వారి మనవడు మొదటి పుట్టినరోజు వేడుకలు చేసుకోవటం శుభదినం చిరంజీవికి నిండు నూరేళ్లయిస్తూ ఆరోగ్యతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు ఎన్నో ఘనంగా నిర్వహించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు .మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ .మండల సేవా దళ్ అధ్యక్షులు ఆదూరి శ్రీనివాస్. మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు. గ్రామ శాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్రావు. గ్రామ కిషన్ సెల్ అధ్యక్షులు కర్నాటి రామకృష్ణ. మండల నాయకులు నిడమనూరు వంశీ. పగిడిపల్లి డేవిడ్. ఆదిమూలం శ్రీనివాస్. పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య. రొంపి మల్ల సర్పంచ్ ఎస్.కె మదర్ సాహెబ్. మాజీ ఎంపీటీసీ ఐలూరి సత్యనారాయణరెడ్డి. సంపసాల రామకృష్ణ. సూర్యదేవర కోటేశ్వరరావు పాల్గొని చిన్నారిని దీవించారు.

## స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ పనులు పూర్తి చేయడమే లక్ష్యం


**మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**





వికారాబాద్ బ్యూరో 20 సెప్టెంబర్ ప్రజా పాలన : స్పెషల్ డ్రైవ్ శాంతిషన్ పనులు త్వరలో పూర్తి చేయడవే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని వికారాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 28వ వార్డులోని గాంధీ కాలనీ రెండవ వార్డుకు సంబంధించిన ధన్నారం గ్రామంలో పారిశుద్ధ్య పనులను చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ 28వ వార్డులోని చౌదరి కాలనీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. పారిశుద్ధ్యం పట్ల ఎక్కడా కూడా నిర్లక్ష్యం చేయరాదని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. కాలనీలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించడం, మురికి కాలువలను శుభ్రం చేయాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు దన్నారంలో జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ పారిశుద్ధ్య పనులను చైర్ పర్సన్ మంజుల రమేష్ దగ్గరుండి పర్యవేక్షించారు. స్థానికులు కొన్ని సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం విశేషం. స్థానిక కౌన్సిలర్ రాములు, మోముల రాజ్ కుమార్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మొహీనుద్దీన్, జవాన్లు వినోద్, ఆశయ్య, పారిశుద్ధ్య సేవకులు ఉన్నారు.

## సినిమాకైతే మంచి బజ్ వచ్చింది.. మరి ఆశించిన ఫలితం దక్కేనా..?



విభిన్నమైన చిత్రాలు విలక్షణమైన పాత్రలతో వర్సటైల్ యాక్టర్ అనిపించుకున్నాడు శ్రీవిష్ణు. తన సినిమాల కోసం వేచి చూసే ఓ వర్గం

ప్రేక్షకులను సంపాదించుకున్నాడు. ఇప్పుడు "అల్లూరి" అనే సినిమాతో మన ముందుకు వస్తున్నాడు. రిలీజ్ కు రెడీ అయిన ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి."అల్లూరి" సినిమాలో శ్రీవిష్ణు పవర్ ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. ప్రదీప్ వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని లక్కీ మీడియా బ్యానర్ పై బెక్కెం వేణుగోపాల్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అలానే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈ సినిమా ప్రీ రిలీజ్ కు హాజరవడంతో కావాల్సినంత బజ్ ఏర్పడింది.బన్నీ తో ఉన్న మంచి రాపో వల్ల 'అల్లూరి' సినిమాకు సపోర్ట్ చేయమని కోరినట్లు శ్రీవిష్ణు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. "నాకు పది పన్నెండు ఏళ్లుగా అల్లు అర్జున్ గారు తెలుసు. మొదట కామన్ ఫ్రెండ్స్ ద్వారా పరిచయం. అప్పుడు నేను యాక్టర్ కాదు అనుకునేవారాయన. 'ప్రేమ ఇష్క్ కాదల్' చేసినప్పటి నుంచి.. నన్ను పిలిపించుకొని మాట్లాడుతూ వుంటారు""మేము చాలా విషయాల గురించి డిస్కస్ చేస్తాం. కొత్త దర్శకుల గురించి.. కథల గురించి.. అతని సినిమాల మీద నా అభిప్రాయం అడుగుతారు. అతని గురించి ఏమనుకుంటున్నారో ఫీడ్ బ్యాక్ అడుగుతూ వుంటారు. నేను నిజాయితీగానే మొహమాటం లేకుండా చెబుతుంటాను""అయితే నేను ఎప్పుడు కూడా నా సినిమా కోసం ఇలా రండి అని అడగలేదు.. అడగాలి అనుకోలేదు. నేనే ఓ వర్క్ లో ఉంటే ఫోన్ ఎత్తలేను. అలాంటిది అంత పెద్ద వ్యక్తి ఇంకెంత బిజీగా ఉంటారు? అందుకే వాళ్ళని ఇబ్బంది పెట్టకూడదు అని అనుకుంటాను. కానీ ఈ సినిమాకి ప్రమోషన్స్ చాలా అవసరం. ఈ సినిమాకి నాకు కొత్త ఆడియెన్స్ కావాలి. అందుకు నా ఒక్కడి బలం సరిపోదు. టైం కూడా లేదు""అలాంటి సమయంలో బన్నీ గారు దేవుడిలా అనిపించి అతని దగ్గరికి వెళ్ళా.. 'సినిమా చాలా బాగుంది. నేను ప్రమోషన్స్ చేయలేకపోతున్నా. ఏమి చెయ్యాలో తెలియటం లేదు.. మీరు హెల్ప్ చేస్తారా?' అని అడిగా. ఆయన ఏదైనా ట్రైలర్ లాంచ్ చేస్తారేమో అనుకున్నా. కానీ ఏకంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి వస్తానని అన్నారు. అది ఆయన పెద్ద మనసు. అందుకే బన్నీ గారి మీదున్న గౌరవం మరింత పెరిగింది. అలాగే నాని అన్న – రవితేజ గారు కూడా అడిగిన వెంటనే సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా అనిపించింది" అని శ్రీ విష్ణు చెప్పుకొచ్చారు.ఓ ఫిక్షనల్ పోలీస్ క్యారెక్టర్ తీసుకొని.. వాస్తవ సంఘటనల ఆధారంగా.. పోలీసు వ్యవస్థ మరియు కొందరు పోలీసుల జీవితాల ఆధారంగా "అల్లూరి" చిత్రాన్ని తెరకెక్కించినట్లు శ్రీ విష్ణు తెలిపారు. ఈ సినిమా మీద అతను చాలా కాన్ఫిడెంట్ గా వున్నాడు. తమ మనసుకి దగ్గరైన చిత్రం కావడంతో జనాల్లోకి తీసుకెళ్లాడనికి బాగా కష్టపడుతున్నాడు.శ్రీవిష్ణు పోలీస్ రోల్ చెయ్యడం ఏంటి అని అనుకున్నవాళ్ళు అందరూ.. సినిమా చూసాక వీడేంటిరా ఇంత బాగా చేసాడు అనుకోని వస్తారని ధీమాగా చెబుతున్నాడు. ఎలా అయితేనేం శ్రీ విష్ణు తన "అల్లూరి" సినిమా చుట్టూ మంచి బజ్ సంపాదించాడని చెప్పాలి. మిగతాది ఇంక సినిమా మాట్లాడాలి. ఈ చిత్రం విలక్షణ నటుడికి ఎలాంటి హిట్ అందిస్తుందో చూడాలి.

## త్రివిక్రమ్.. ఈ లెక్కలో రాజమౌళి కంటే తోపే!

టాలీవుడ్ స్టార్ దర్శకుల్లో ప్రస్తుతం రాజమౌళి టాప్ లిస్టులో ఉన్నాడు అనే చెప్పాలి. కేవలం తెలుగులోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా ఇప్పుడు అతను అందరికంటే ఎక్కువ స్థాయిలో పారితోషికం అందుకుంటున్నాడు. అతని సినిమాలు కూడా అంతకంతకు భారీ బడ్జెట్లో తెరపైకి వస్తున్నాయి. అయితే తెలుగు పరంగా చూసుకుంటే రాజమౌళి తర్వాత అంతటి స్థాయి ఉన్న దర్శకులలో ప్రస్తుతం సుకుమార్ పేరు ఎక్కువగా వినిపిస్తూ ఉంటుంది. ఎందుకంటే పుష్ప సినిమాతో సుకుమార్ ఫ్యాన్ ఇండియా రేంజ్ లో మొదటి సక్సెస్ అయితే అందుకున్నాడు.అయితే మార్కెట్ పరంగా చూసుకుంటే మాత్రం ఒక విధంగా త్రివిక్రమ్ రాజమౌళిని ఢీకొట్టే సత్తా ఉన్న దర్శకుడు అని చెప్పవచ్చు. రాజమౌళి భారీ యాక్షన్ ఎలివేషన్స్ తోనే సినిమాలను మరో లెవల్ కు తీసుకెళ్తాడు. అయితే త్రివిక్రమ్ కు



కూడా యాక్షన్ పై మంచి పట్టు ఉంది అని చాలాసార్లు రుజువు చేశాడు. అతని సినిమాల్లో యాక్షన్ సీన్స్ తో పాటు మాటలు కూడా చాలా బలంగా పేలుతాయి. అందుకే ఆ సీన్స్ మరో లెవెల్ లో ఉంటాయిఇక ఇప్పుడు రాజమౌళి కంటే ఒక విషయంలో త్రివిక్రమ్ తోపు అని కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. ఎందుకంటే రాజమౌళి జూనియర్ ఎన్టీఆర్ రామ్ చరణ్ ఇద్దరితో కలిసి చేసిన బిగ్ బడ్జెట్ ఫ్యాన్ ఇండియా మూవీ 450 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. టోటల్గా ఆ సినిమా వరల్డ్ వైడ్ గా చూసుకుంటే 1200 కోట్లను దాటింది. ఇక త్రివిక్రమ్ మార్కెట్ ను చూసుకుంటే అలవైకుంఠపుర ములో సినిమాతో కేవలం తెలుగు లాంగ్వేజ్ తోనే అతడు ఈజీగా 200 కోట్లు బాక్సాఫీస్ కలెక్షన్స్ అందుకున్నాడు.ఇక ఇప్పుడు మహేష్ బాబుతో దాదాపు 300 కోట్ల రేంజ్ లో మార్కెట్ జరగవచ్చు అని తెలుస్తోంది. అది కూడా ఇంకా సినిమా టైటిల్ కూడా విడుదల కాకముందే నిర్మాతలకు ఆఫర్స్ వస్తున్నాయట. అయితే త్రివిక్రమ్ మరొక అడుగు ముందుకువేసి భారీ యాక్షన్ ఎలివేషన్స్ తో పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా సినిమా చేస్తే మాత్రం రాజమౌళి తరహాలోని క్రేజ్ అందుకుంటాడు అని చెప్పవచ్చు.దానికి తోడు అతని సినిమాలలో ఎమోషన్ తో పాటు డైలాగ్స్ కూడా బలంగా ఉంటాయి కాబట్టి రాజమౌళి రికార్డులను బ్రేక్ చేయడానికి త్రివిక్రమ్ కు సాధ్యమేమి కాదు. ఇక మహేష్ బాబు రాజమౌళి సినిమాకు కూడా ఇప్పుడు త్రివిక్రమ్ చేయబోయే సినిమా బిజినెస్ కొంత ఉపయోగపడవచ్చు. మరి మొత్తంగా బాక్సాఫీస్ వద్ద త్రివిక్రమ్ అంచనాలకు తగ్గట్టుగా సక్సెస్ అందుకుంటాడో లేదో చూడాలి.

## తెలుగు మార్కెట్ పై మరీ ఇంత నమ్మకం ఏంటి ధనుష్?


తమిళ స్టార్ హీరో ధనుష్ నేనే వస్తున్న సినిమా తో వచ్చే వారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తమిళంతో పాటు తెలుగు లో భారీ ఎత్తున ఈ సినిమాను విడుదల చేసేందుకు ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయి. తెలుగు లో ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పించేందుకు సిద్ధం అవ్వడంతో సినిమా స్థాయి మరింతగా పెరిగిందంటూ మీడియాలో చర్చ జరుగుతోంది.తమిళంలో రూపొందిన భారీ బడ్జెట్ మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ పొన్నియన్ సెల్వన్ ను వచ్చే వారంలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఒక్క రోజు తేడాతో ఈ రెండు సినిమాలు రాబోతున్నాయి. పొన్నియన్ సెల్వన్ వంటి భారీ సినిమాకు పోటీగా ధనుష్ సినిమాను విడుదల చేయడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.పొన్నియన్ సెల్వన్ సినిమా పై గౌరవంతో అయినా ధనుష్ సినిమా వాయిదా వేసుకుంటాడని నిన్న మొన్నటి వరకు వార్తలు వచ్చాయి. మణిరత్నం సినిమా అయినా మరెవ్వరి సినిమా అయినా కూడా తనకు పట్టదు అన్నట్లుగా ధనుష్ తన సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయ్యాడు.మణిరత్నం సినిమా పొన్నియన్ సెల్వన్ కారణంగా కచ్చితంగా ధనుష్ సినిమా నేనే వస్తున్న కు తమిళనాట కాస్త తక్కువగానే వసూళ్లు ఉండే అవకాశం ఉంది. కానీ ధనుష్ ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లోని బిజినెస్ పై ఆసక్తిగా ఉన్నాడనే వార్తలు వస్తున్నాయి.తెలుగు లో పెద్ద సినిమాలు ఏమీ విడుదల కావడం లేదు.. కనుక ఈ సినిమా కచ్చితంగా తెలుగు లో మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందని ధనుష్ భావిస్తున్నాడట.తెలుగు లో ఇప్పటి వరకు ధనుష్



నటించిన సినిమాలు ఒకటి రెండు కాస్త పర్వాలేదు అన్నట్లుగా కమర్షియల్ హిట్ గా నిలిచాయి. అయినా కూడా ఈ సినిమాపై నమ్మకంతో.. తెలుగు మార్కెట్ పై నమ్మకంతో పొన్నియన్ సెల్వన్ కు పోటీ అయినా పర్వాలేదు అన్నట్లుగా విడుదలకు సిద్ధం అయ్యాడు. తెలుగు రాష్ట్రాల్ల వారం పది రోజుల సెలవులు రాబోతున్నాయి. కనుక ధనుష్ సినిమా కు ఎలాంటి స్పందన ఉంటుందో చూడాలి.


## కొడుకు పేరు పెట్టి పరిచయం చేసిన స్టార్ హీరోయిన్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సోనమ్ కపూర్ ఇటీవలే బాబుకు జన్మనిచ్చిన విషయం తెల్సిందే. ప్రస్తుతం సోనమ్ కపూర్ మరియు ఆనంద్ అహూజా దంపతులు తమ కొడుకు పుట్టిన ఆనందంలో ఉన్నారు.వారి యొక్క సోషల్ మీడియాలో రెగ్యులర్ గా కొడుకుకు సంబంధించిన విషయాలను పంచుకుంటూ ఉన్నారు. తాజాగా కొడుకు ఫోటోను కూడా షేర్ చేసి ఈ దంపతులు అభిమానులతో ఆనందంను పంచుకున్నారు.ఈ బాలీవుడ్ జంట తమ యొక్క కొడుకుకి వాయు అనే పేరును ఖరారు చేసినట్లుగా పేర్కొన్నారు. సోనమ్ కపూర్ వాయు పేరు యొక్క విశిష్టతను కూడా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది.ప్రస్తుతం సోనమ్ కపూర్ మరియు ఆనంద్ అహూజా షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అంతే కాకుండా వాయి అనే పేరుకు వారు ఇచ్చిన వివరణ గురించి కూడా చాలా మంది చర్చించుకుంటున్నారు.మా జీవితంలోకి కొత్త అర్థాన్ని నింపిన బాబుకి హనుమంతుడు మరియు భీమ్ ల యొక్క స్ఫూర్తితో వాయు కపూర్ అహూజా అనే పేరును ఖరారు చేసినట్లుగా సోనమ్ కపూర్ మరియు ఆనంద్ అహూజా లు పేర్కొన్నారు. హిందూ ధర్మం లో వాయు అనేది అత్యంత కీలకమైన పదం గా వారు ఈ సందర్భంగా అభివర్ణించారు.పంచభూతాల్లో ఒక్కటి అయిన వాయు అన్ని దేవతలకు కూడా కీలకం అన్నట్లుగా పేర్కొన్నారు.



ఇంద్రుడు.. శివుడు.. కాళి దేవి ఇలా పలువురు దేవతలు కూడా వాయు దేవుడి సంబంధించిన వారే.. చెడును నాశనం చేయగలిగినంత సులభంగానే జీవులకు వాయు ప్రాణం అందిస్తుంది అంటూ సోనమ్ కపూర్ పోస్ట్ లో పేర్కొంది

## ప్రముఖ కమెడియన్ గుండెపోటుతో మృతి



ప్రముఖ కమెడియన్ రాజు శ్రీ వాస్తవ గుండె పోటుతో నేడు ఉదయం మృతి చెందారు. స్టాండప్ కమెడియన్ గా సుదీర్ఘ కాలం గా ఎన్నో షో లు చేసి మంచి గుర్తింపు దక్కించుకున్న రాజు శ్రీ వాస్తవ ఇటీవల గుండె పోటుతో ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు.అక్కడ చికిత్స పొందుతున్న శ్రీ వాస్తవ కోలుకుంటాడని కుటుంబ సభ్యులు మరియు అభిమానులు ఎదురు చూస్తూ ఉండగా ఆయన ఆరోగ్యం మరింతగా క్షీణించి చికిత్సకు కూడా స్పందించలేదని వైధ్యులు అన్నారు.నేడు ఉదయం శ్రీ వాస్తవ మృతి చెందినట్లుగా వైద్యులు అధికారికంగా ప్రకటించారు. ఆగస్టు నెలలో జిమ్ చేస్తూ ఉండగా శ్రీ వాస్తవ గుండె పోటుకు గురయ్యారు. ఆయన చికిత్స నిమిత్తం జిమ్ ట్రైనర్ వెంటనే హాస్పిటల్ కు తీసుకు వెళ్లారు. ఆయన ఆరోగ్యం అప్పటి నుండి మెరుగు పడలేదని సన్నిహితులు చెబుతున్నారు.బ్రెయిన్ డెడ్ అయినట్లుగా కూడా వార్తలు వచ్చాయి. ఆయన సన్నిహితులు మరియు వైద్యుల నుండి గత కొన్ని రోజులుగా ఎలాంటి స్పందన హడావుడి లేకపోవడంతో శ్రీ వాస్తవ కోలుకుంటున్నాడు అని అంతా అనుకుంటూ ఉన్నారు. ఇంతలోనే ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని భావించలేదని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజు శ్రీ వాస్తవ మృతికి ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB · SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989